పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 60 | సోమవారం 1-6-2026 | పేజీలు 12 | వెల 5/-

## నా పుట్టుక.. ప్రయాణం బీఆర్ఎస్‌తోనే..

**రేవంత్ లెక్క పూటకోపార్టీ మారిన చరిత్ర కాదు నాది**

**'రైతు డిస్కమ్'తో తెలంగాణ వ్యవసాయానికి ఉరితాడు: హరీశ్**



**సిద్దిపేట, మే31:**
తాను బీఆర్ఎస్‌లోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని, ఇకపై తన ప్రయాణమంతా కేసీఆర్ తోనే కొనసాగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయం వందసార్లు చెప్పానని, ఇంకా ఎన్నిసార్లయినా ఇదే మాట చెబుతానని అన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని అన్నారు. పూటకో పార్టీ మారినట్లు నాలుగు పార్టీలు తిరిగిన చరిత్ర ఆయనకే ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలు అయినట్లుగానే, తన గురించి మాట్లాడిన ప్రతీ మాట కూడా పచ్చి అబద్ధమని అన్నారు. రేవంత్ తన ఇంటిపేరును ఎనుములకు బదులుగా అబద్ధాల రేవంత్‌గా మార్చుకో వాలని సూచించారు. రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, ఆర్పీడీసీఎల్ డిస్కంను ఏర్పాటు చేయడం సీఎం రేవంత్ తీసుకున్న తుగ్లక్ నిర్ణయమని విమర్శించారు. రైతు డిస్కం పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులను తేవడం రాష్ట్ర వ్యవసాయానికి పెద్ద శాపమని అన్నారు. తెలంగాణ వ్యవసాయానికి రేవంత్‌రెడ్డి రైతు డిస్కం ద్వారా ఉరితాడు బిగించడానికి సిద్ధమ య్యారని ఆరోపించారు. రెండున్నరేళ్లలోనే డిస్కంలకు రూ.25,284 కోట్ల బకాయి పడ్డారని తెలిపారు. సూర్యుడు ఉన్నప్పుడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగతా సమయంలో వ్యవసాయాన్ని, సాగునీటి ప్రాజెక్టులను, మిషన్ భగీరథను చీకట్లో ముంచుతారా? అని ప్రశ్నించారు. ఆర్పీడీసీఎల్ ఏర్పాటును విరమించుకోకుంటే రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## ఉద్యోగులకు హెల్త్ స్కీమ్.. ఈ నెల నుంచే!

**- నేడు ఈహెచ్ఎస్‌పై సీఎం సమీక్ష**

**- నేడు సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ**

**హైదరాబాద్, మే 31 :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించిన కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ఈ నెల నుంచే అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఈ పథకం అమలుకానున్న నేపథ్యంలో.. ట్రస్టు కమిటీని సోమవారమే ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. పథకం మార్గదర్శకాలు కూడా విడుదల చేయవచ్చని తెలిసింది. ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు, పెన్షనర్ల నుంచి ఇద్దరు ప్రతినిధులు ఈ ట్రస్ట్ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఒకరిని ట్రస్ట్‌కు సీఈ వోగా నియమిస్తారు. ఇక ఈహెచ్ఎస్‌పై సీఎం సమీక్ష నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో ఉద్యోగ సంఘాల నేతలతో సీఎస్ రామకృష్ణారావు సమావేశం కానున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగులకు కొత్త ఈహెచ్ఎస్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నట్టు సమాచారం. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమం వేదికపై 50 మంది ఉద్యోగులకు ఈహెచ్ఎస్ కార్డులు అందజేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆ రోజున సాధ్యం కాకపోతే ఈ నెల 10లోపు కార్డుల పంపిణీ మొదలవుతుందని వెల్లడించాయి. కొత్త ఈహెచ్ఎస్ అమలుకు అవసరమైన వివరాల సేకరణ ఇప్పటికే మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలన్నీ క్రోడీకరించడంపై ఆర్థిక శాఖ దృష్టిపెట్టింది. మే 31లోపు వివరాలన్నీ అప్‌లోడ్ చేయాలని గతంలోనే అన్నిశాఖలకు సర్క్యులర్ జారీ చేసింది. ఆ కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఈ వివరాల ఆధారంగానే ఈహెచ్ఎస్ డిజిటల్ హెల్త్ కార్డులు, క్యాష్‌లెస్ చికిత్స సేవలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో 7.5 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు దీనితో లబ్ధిపొందనున్నట్టు అంచనా. కొత్త ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెలా తమ వేతనాల బేసిక్ పేలో 1.5శాతాన్ని వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. మే నెల వేతనంలో ఈ మేరకు వాటాను ఆర్థిక శాఖ కట్ చేసింది. అయితే ఈహెచ్ఎస్ అమలు, ఎంప్యానెల్ చేసిన ఆస్పత్రులు, అర్హత ప్రమాణాలు, చికిత్స ప్యాకేజీలపై మార్గదర్శకాలు విడుదల చేయకుండానే జీతాల్లో కోత ఎలా పెడతారని కొందరు ఉద్యోగుల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. తొలుత వేతనాల్లో కోతపెట్టి, పథకం



ట్రస్టులో సొమ్మును జమ చేశాకే ఈహెచ్ఎ?స స్కీమ్ అమలు ప్రారంభం అవుతుందని ఉద్యోగ సంఘాల నేతలు వివరిస్తున్నారు.

## మన జేబుకు 'హోర్ముజ్' చిల్లు!

**నిత్యావసరాల నుంచి ఎలక్ట్రానిక్స్ దాకా.. దాదాపు అన్నింటి ధరలూ పైపైకి**

**సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం,పెట్రోలియం ధరల పెరుగుదల ప్రభావం**

**లీటరుకు రూ.2 చొప్పున పెరిగిన పాల ధర**

**15-20శాతం పెరిగిన వంట నూనెల భారం**



**న్యూఢిల్లీ, మే 31:**
రాజకీయాలపై పట్టింపులేదు.. ఎక్కడేం జరుగుతోందో అవసరం లేదు.. మనమేంటో, మన సమస్యలేమిటో.. మన పనేమిటో అంతే! కానీ ఎక్కడో వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న హోర్ముజ్ జలసంధి మన వంటింట్లో మంటలు సృష్టిస్తోంది. ప్రజల జేబులకు చిల్లులు పెడుతోంది. పొద్దున్నే తాగే టీ, కాఫీ మొదలు కూరగాయలు, ఆహార పదార్థాలు, నిత్యావసరాల నుంచి ఎలక్ట్రానిక్స్ దాకా అన్నింటి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. హోర్ముజ్ జలసంధి మూసివేతతో సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం, పతనమైన రూపాయి విలువ, పెరిగిపోయిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా మే 15 నుంచి రెండు వారాల్లోనే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.7.5 పెరిగాయి. దీనితో రవాణా వ్యయం పెరిగి.. నిత్యావసరాల ధరలపై ప్రభావం మొదలైంది. ఇటీవలే అమూల్, మదర్ డెయిరీ సహా చాలా సంస్థలు పాల ధరలను లీటరుకు రూ.2 చొప్పున పెంచాయి. పెరుగు, పనీర్ సహా పాలతో తయారయ్యే ఇతర పదార్థాల ధరలూ 10శాతం వరకు పెరగాయి. ముడి పదార్థాలు, ప్యాకేజింగ్ ధరలు పెరిగిన నేపథ్యంలో మోడర్న్, బ్రిటానియా తదితర సంస్థలు 500గ్రాముల బ్రెడ్ ప్యాకెట్ల ధరలను రూ.5 మేర పెంచేశాయి. మరికొన్ని సంస్థలూ పెంచనున్నట్టు ప్రకటించాయి. భారత్ భారీ స్థాయిలో వంట నూనెలను దిగుమతి చేసుకుంటుంది. చమురు ధరల పెరుగుదల, రూపాయి పతనంతో వాటిపై ప్రభావం పడింది. దీనితో వంట నూనెను బట్టి 15 శాతం నుంచి 20శాతం వరకు ధరలు పెరిగాయి. మన దేశం పప్పులను కూడా భారీగా దిగుమతి చేసుకుంటుంది. వాటిపైనా హోర్ముజ్ ప్రభావం, రూపాయి పతనం ప్రభావం పడినా.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల దిగుమతులపై పన్నును తగ్గించడంతో ఉపశమనం లభించింది. కానీ రవాణా వ్యయ భారంతో ధరలు పెరిగాయి. పెరిగిన రవాణా వ్యయానికి తోడు వేసవి కావడంతో కూరగాయల ధరలూ చుక్కలను తాకుతున్నాయి. ఉల్లి, టమాటా, సోయాబీన్, చిక్కుడు వంటివాటి ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. వంటగ్యాస్ ధరల పెంపుతో గృహ వినియోగంపై 7శాతం వరకు భారం పడితే.. వాణిజ్య వినియోగంపై మాత్రం ఏకంగా 60శాతం అదనపు భారం పడింది. హోటళ్లు, రెస్టారెంట్లు ధరలు పెంచేయడంతో ఆ భారం వినియోగదారులపైకి మళ్లింది. రోడ్డుపక్కన తినుబండారాల నుంచి రెస్టారెంట్లలో ఆహారం వరకు ధరలు 20-30 శాతం పెరిగిపోయాయి. ముడిపదార్థాలు, ప్యాకేజింగ్, రవాణా వ్యయం పెరగడంతో ఎఫ్ఎంసీజీ సంస్థలు ధరలు పెంచుతున్నాయని సిస్టమాటిక్స్ రీసెర్చ్ సంస్థ తాజా నివేదికలో పేర్కొంది. ఇప్పటికే పలు సంస్థలు 3-7శాతం వరకు ధరలు పెంచాయని తెలిపింది. త్వరలోనే షాంపూలు, సబ్బులు, టూత్‌పేస్టులు, ఇతర వ్యక్తిగత, గృహ సంబంధిత వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. చాలా వరకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలను కంపెనీలు 10-15శాతం మేర పెంచేశాయి. దిగుమతి చేసుకునే విడిభాగాలు, కంప్యూటర్ చిప్స్‌కు అయ్యే వ్యయం పెరగడం, చమురు ఉత్పన్నాల నుంచి తయారుచేసే వివిధ రకాల ప్లాస్టిక్ ధరల మోతతో.. పరికరాల ఉత్పత్తి వ్యయం పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## కళకళలాడిన కాళేశ్వరం

**ఘనంగా సరస్వతి అంత్యపుష్కరాలు.. భారీగా తరలివచ్చిన భక్తులు**

**నేటితో ముగియనున్న పుష్కరాలు**



**భూపాలపల్లి, మే 31**
త్రివేణి సంగమ క్షేత్రం.. భక్తజన సంద్రమైంది. పుష్కరాల్లో భాగంగా 11వ రోజు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ, ఏపీలతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా వచ్చి పుష్కరస్నానం ఆచరించి పునీతులయ్యారు. ఆధ్యాత్మిక వేత్త, కొల్చారం పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి హాజరై పుష్కర స్నానం ఆచరించి సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు మహారుద్ర హోమం నిర్వహించారు. జెన్‌కో సీఎండీ కృష్ణభాస్కర్ పుష్కరస్నానం అనంతరం ఆలయంలో పూజలు చేశారు. పదో రోజు వరకు 5వేల నుంచి 30వేల వరకు వచ్చిన భక్తులు ఆదివారం ఒక్కసారిగా లక్షకు పెరగడంతో కాళేశ్వరం కళకళలాడింది. కాగా, సరస్వతీ అంత్య పుష్కరాలు సోమవారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఆదివారం కాళేశ్వరం చేరుకున్నారు. అధికారులు, వేద పండితులతో సమావేశమై ముగింపు కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు.

## రైతు డిస్కంపై కవిత ఆగ్రహం

**ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు**

**ఈఆర్సీకి విజ్ఞప్తి చేసిన కవిత**

**పాదయాత్ర హెచ్చరిక జారీ**

**హైదరాబాద్, మే 31**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రైతు డిస్కం అంశంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, రైతు డిస్కం పేరుతో ప్రభుత్వం కొత్త విద్యుత్ పంపిణీ సంస్థను ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంలను భవిష్యత్తులో ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రణాళికలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి విద్యుత్ రంగంలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతులపై భారం మోపే ఏ నిర్ణయాన్నైనా తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లలో చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో ఉన్న అనుమానాలను మరింత పెంచుతున్నాయని కవిత అన్నారు. ఉచిత విద్యుత్ ఎత్తివేయబోమని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాటిని అధికారికంగా ప్రజల ముందుకు వచ్చి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదని, అందువల్ల ఇప్పుడు చేస్తున్న ప్రకటనలపై రైతులు నమ్మకం ఉంచలేకపోతున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, బోనస్ చెల్లింపులు, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. రైతులకు సంబంధించిన ప్రతి అంశంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రైతు డిస్కం ప్రతిపాదనపై విద్యుత్ నియంత్రణ మండలి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కవిత సూచించారు. రైతులకే సంబంధించిన అంశం కాబట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులకు నష్టం కలిగించే అవకాశం ఉన్న ఈ ప్రతిపాదనకు ఈఆర్సీ అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో తీసుకునే నిర్ణయాలు లక్షలాది మంది రైతుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని గుర్తుచేశారు. అందువల్ల పారదర్శకంగా వ్యవహరించి రైతుల అభిప్రాయాలను గౌరవించాలని కోరారు.ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ జాగృతి తరపున న్యాయపోరాటం ప్రారంభించినట్లు కవిత వెల్లడించారు. రైతు డిస్కానికి అనుమతి లభిస్తే సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ చర్యనైనా అడ్డుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో రైతులకు నష్టం కలిగించే విధానాలను సహించబోమని అన్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలే తమ పోరా టానికి ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని కవిత ఆరోపించారు. ముఖ్యంగా సోలార్ ప్యానెల్లు, బ్యాటరీల తయారీ రంగంలో చిన్న, మధ్య తరహా సంస్థలకు తీవ్ర నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కొత్త నిబంధనల వల్ల కొద్దిమంది పెద్ద పారిశ్రామిక వర్గాలకు మాత్రమే లాభం




చేకూరుతుందని, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. లక్షలాది మంది ఉపాధిపై ప్రభావం చూపే ఇటువంటి నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న వ్యాపారులు చేపట్టే ఉద్యమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కూడా కవిత ప్రభుత్వాన్ని కోరారు. దసరా పండుగలోపు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోతే పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. అదే సమయంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స సమయంలో చేయి కోల్పోయిన చిన్నారి ఘటనపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని, చిన్నారి పేరిట రూ.25 లక్షల నిధిని డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, రైతు సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

## బ్రహ్మోస్‌కు పెరుగుతున్న డిమాండ్

**- వియత్నాంతో కీలక ఒప్పందం - ఇండోనేషియాతో తుది చర్చలు**

**- రక్షణ ఎగుమతుల్లో ముందడుగు**




**సింగపూర్, మే 31**
భారత రక్షణ రంగానికి మరో కీలక విజయం దక్కింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిగా గుర్తింపు పొందిన బ్రహ్మోస్‌ను వియత్నాంకు విక్రయించేందుకు భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే తరహా ఒప్పందం ఇండోనేషియాతో కూడా తుది దశకు చేరుకున్నట్లు భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ వెల్లడించారు.

సింగపూర్‌లో నిర్వహించిన షాంగ్రీ-లా భద్రతా సదస్సులో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. వియత్నాంతో బ్రహ్మోస్ ఒప్పం దంపై ఇప్పటికే సంతకాలు పూర్తయ్యాయని రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. అధికారిక ప్రకటన వెలువడకపోయినా ఒప్పంద ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఈ ఒప్పందం విలువ సుమారు రూ.5,800 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. ఇందులో భాగంగా తీరప్రాంత రక్షణ క్షిపణి వ్యవస్థలు, తొలి విడత క్షిపణులు, శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక సహకారం కూడా అందించనున్నారు.ఇండోనేషియాతో చర్చలు కూడా వేగంగా సాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య మిగిలిన అంశాలపై సంప్రదింపులు ముగింపు దశలో ఉన్నాయని, త్వరలోనే ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# ఆదర్శంగా నిలిపిన అంకితభావం



నడిగూడెం, మే31(మీడియా టుడే)–:
స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వంగాల లక్ష్మీ నరసింహ చారి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కోదాడ డివిజన్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు ఎం. శివరామయ్య, జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పని చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఎందరో విద్యార్థుల భావి జీవితాలకు చారి బంగారు బాటలు వేశారని అన్నారు. ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడుగా ఆయన నిర్వహించిన పాత్ర అద్భుతీయమని అన్నారు. అంకుటిత దీక్ష, నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేశారని పేర్కొన్నారు. యుటిఎఫ్ సంఘ బాధ్యుడిగా పనిచేసే సంఘం బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. బాల్యం నుండి ఎంతో కష్టపడి చదువుకొని అంచలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. ఆయన వద్ద చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. భవిష్యత్తులో ఆయన అనుభవం, సూచనలు, సలహాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవసరమన్నారు. సన్మాన గ్రహీత వి. ఎల్ .ఎన్ .చారి మాట్లాడుతూ సర్వీస్ కాలంలో తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తన సూచనలు ,సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. చక్కటి విద్యా బోధన చేసి ఎంతోమంది శిష్యులను సంపాదించుకోవడంతో పాటు వారి ఉన్నతికి దోహద పడినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయులకు గుర్తింపు తెస్తుందన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యాయులు, నాయకులు సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, అంజయ్య, సనత్ కుమార్, నాగేశ్వరరావు, అంజి, జనార్ధన్, వేనేపల్లి నాగేశ్వరరావు, సురేష్, కృష్ణయ్య, శ్రీనివాసచారి, ఓంకారయ్య, ఓంకారం, నక్క శ్రీనివాస్, తోడేటి బాబు, శ్రీధర్, పందిరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-అన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**-గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం.**

**-కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్ళు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క- సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవు తాయని తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత



ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు .జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్: తుమ్మల



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-
తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ ) ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్‌కు ఘన సన్మానం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
మున్నూరు కాపు పెద్దలు.మాజీ రాజ్యసభ సభ్యులు.నూతనంగా రాష్ట్ర బి సి సంఘం గౌరవ సలహాదారులుగా క్యాబినెట్ హోదాలో ఎన్నికయ్యిన వి హెచ్ హనుమంతరావు నేడు ఖమ్మం వచ్చిన సందర్భంగా ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకత్వం ఘనమైన సన్మానం చేశారు.వారిని స్వయంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందర్, కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్, మేకల బిక్షమయ్య, తాళ్లూరి హనుమంతరావు,రాపర్తి శరత్ కుమార్, సంపటి నరసింహరావు, గంగిశెట్టి శ్రీనివాస్, తోట రమేశ్, యర్రా అప్పారావు, కోనేటి నారాయణ మరియు ఆకుతోట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు నాయకత్వాన్ని అభినందించిన వి హెచ్..అందరు ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు.

# సృజన లక్ష్మీ నగర్ కాలనీ కమాన్‌ను ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్



అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 31 :
బీరంగూడ డివిజన్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్ కాలనీలో పర్యటించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నూతనంగా నిర్మించిన కాలనీ కమాన్‌ను ప్రారంభించారు. అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి తన సొంత నిధులతో ఈ కమాన్‌ను నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శశిధర్ రెడ్డి సేవలను ఆయన అభినందించారు. కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ డివిజన్ పరిధిలో శశిధర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శశిధర్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా భగవంతుడు ఆయనకు మరింత శక్తి, సామర్థ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. కాలనీవాసుల సహకారంతో ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీకి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే విధంగా సొంత నిధులతో కమాన్ నిర్మించి అందించిన శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ డైరెక్టర్స్, సృజన లక్ష్మి నగర్ కాలనీ ప్రేసిదేట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో తెలంగాణ టాపర్‌గా అత్యుత్తమ మార్కులు సాధించిన అస్మాబేగం ను సన్మానించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, మే 31 (మీడియా టుడే):



గురుకుల కళాశాలలో తెలంగాణ టాపర్‌గా అత్యుత్తమ మార్కులు సాధించిన దామరచర్ల మండలానికి చెందిన అస్మా బేగం తండ్రి ఖాదర్ ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా సన్మానించి అభినందించారు. దామరచర్ల ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు పాల్గొని అస్మా బేగం సాధించిన విజయాన్ని అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మీడియా టుడే
సోమవారం, జూన్ 01, 2026

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 31 : సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ నివాసంలో మునిపల్లి మండలం మేలే సంఘం గ్రామానికి చెందిన శంకరయ్య, కొండాపూర్ మండలం మంచన్ పల్లి కీ చెందిన గోవర్ధన్ చారి అనే లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకుని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శంకరయ్య , కొండాపూర్ మండలం మంచన్ పల్లి కీ చెందిన వడ్ల గోవర్ధన్ చారి, కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుం దన్నారు. పేద ప్రజలకు ఆపద కాలంలో ఆదుకోవడానికి సీఎం సహాయ నిధి ఒక వరంలా పనిచేస్తోందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమకు ఆర్థిక సాయం అందేలా సహకరించినందుకు లబ్ధిదారుడు ఎమ్మెల్సీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మునిపల్లి మండల అధ్యక్షులు నాగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

**ఆలయ కమిటీ నూతన భవనం ప్రారంభం**


సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన ఆలయ కమిటీ భవనాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు . దేవాలయాల అభివృద్ధి, భక్తులకు వసతుల కల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం ఆలయ కమిటీ సేవా కార్యక్రమాలకు మరింత దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, భవన నిర్మాణ దాత చిన్నమైల్ శంకర్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు నర్సింలు, ఆలయ కమిటీ అధ్యక్షులు యాదగిరి, మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రాంనగర్ లో మన కాలనీ మన భద్రత మన బాధ్యత




**వీడియో టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 31 :**
ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ టౌన్ ఎస్ హెచ్ ఓ సత్యన్నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని రాంనగర్ కాలనీ లో ట్రాఫిక్ నియమాల, మత్తు పదార్థాల, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి సి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించినారు. ఇందులో భాగంగా కాలనీ అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, కొక్కుల లింగం, రాజన్న, బారడ్ నీరాజ్, విద్యాసాగర్, బారడ్ గణేష్, చంద్రకాంత్, థోండి వినోద్ కాలనీవాసులు మహిళా సంఘాలు ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుర ప్రముఖులకు జిల్లా ఆవోప సన్మానం.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 31 :**
కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప ) అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, ఐత ఈశ్వర్ ప్రసాద్ ల ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో ఉన్న పుర ప్రముఖులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రైవేటు హోటల్ లో జిల్లా ఆవోప సమావేశంలో నిర్వహించారు. ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ అయిన కన్న కృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ చిట్టిమల శ్రీనివాస్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండూరు శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఉపాధ్యక్షులు గంజి స్వరాజ్ బాబు, తొడుపునురి దశరథం, డిసిసి లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్, కొండూరి శ్రీనివాస్, టి దశరథం, కొత్త ప్రకాశ్ మాట్లాడుతూ నేటి సమాజం లో వైశ్యులందరూ అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని , రాజకీయాలకు అతీతంగా వైశ్యుల కోసం అందరూ సహకరించాలని, దాన ధర్మం లోనే కాకుండా రాజకీయాల్లో కూడా మన సత్తా చాటాలని కోరారు . అనంతరం జమ్మికుంట ఆవోప లతో పాటు పబ్బ అరుణ సన్మాన గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కట్కూరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు నలుమచు సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# త్యాగాల పునాదులు మావి అబద్ధాల చరిత్ర మీది

**నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు - ఆరు గ్యారెంటీ ల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు**

**సిఎస్ఆర్ నిధులు స్థానికంగా ఖర్చు పెట్టకపోతే ప్రజా ఉద్యమం**

**రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో పటాన్ చెరు లో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేస్తాము**

**రాబోయే బల్దియా ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలు - 9 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేస్తాము**

**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానే**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి - కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఫైర్**

**ప్రజా పాలన గాలికి పర్సంటేజిల పాలన చేతికి - డిజిటల్ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి**

**ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

**పటాన్ చెరు లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం**

**గులాబీమయమైన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 31 :**
ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి..సంక్షేమంలో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రందనలు.. హామీల ఎగవేతలతో పాలన కొనసాగి స్తున్నారని విమర్శించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి కేసిఆర్ కు గిఫ్ట్ గా అందిస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అంశంపై బూత్ లెవెల్ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి.. సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడేలా పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు సమన్వయకర్తలుగా పనిచేశారని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మూడుసార్లు పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రతి ఎన్నికల్లోను గులాబీ జెండా ను రెపరెపలాడించడామని అన్నారు. ప్రతి గెలుపులో కార్యకర్తల కష్టం మరువలేనిదని అన్నారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి నిర్వహించుకునే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న బల్దియా ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సూచించారు. ఇటీవల జరిగిన ఐదు మున్సిపాలిటీలో క్లీన్ స్వీప్ చేసిన విధంగానే.. 9 డివిజన్లలోనూ బిఆర్ఎస్ అభ్యర్థులే ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రందనలు..ఇదా మీ ఇంది రమ్మ పాలన.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పటాన్చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు కాలరాత్రులు ప్రారంభమ య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదోడి గుడిసెల పైకి బుల్డోజర్ ను పంపిస్తూ వారి జీవితాలను ఆగమాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చి నేడు వాటిని అమలు చేయకుండా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజలు విసిగిపోయారని.. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు సిద్ధమ య్యారని తెలిపారు. ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్ర మల ద్వారా అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని.. లేనిపక్షంలో వేలాది మందితో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనూ స్థానికులకు 10 శాతం కోట ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని.. ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో పటాన్ చెరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ..

పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అతి త్వరలో మరోసారి డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు.

# శాతవాహనలో ఘనంగా ప్రారంభమైన వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు

**యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి- ఆచార్య బాలకృష్ణారెడ్డి**

**క్రీడలతో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి- ఆచార్య ఉమేష్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 31 :**
శాతవాహన విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలను ఆదివారం విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించగా ఈ ప్రవేశ పరీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాయామ విద్యకు ప్రస్తుతం చాలా ప్రాధాన్యత ఉన్న కోర్స్ అని దీనికి పరిమితమైన సీట్లు ఉన్నాయని దాంతో పోటీలలో అభ్యర్థులు తమ శక్తిమేరకు ప్రయత్నం చేసి శారీరక దృఢత్వ పరీక్ష, నైపుణ్య అభివృద్ధి పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ కి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఈ తరుణంలో విశ్వవిద్యాలయంలో ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించడంతో పాటు వచ్చే సంవత్సరంలోగా క్రీడా మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అదేవిధంగా స్పోర్ట్స్ గ్యాలరీని పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆచార్య వి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పరీక్షలు నిర్వహించడానికి వివిధ విశ్వవిద్యాలయాలను పరిశీలించిందని దానిలో భాగంగా శాతవాహనకు వ్యాయామ విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్షను కేటాయించామని ఈ ప్రవేశ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ప్రస్తుత భారతదేశం యువభారత్ గా ఉన్నదని యువత విద్యతోపాటు క్రీడా రంగాలలో కూడా ప్రతిభ చూపించాల్సిన అవసరం ఉందని వాటితో కూడా మెరుగైన ఉద్యోగ అవకాశాలు సంపాదించుకోవచ్చని ఒక కోచ్ గా, ఒక వ్యాయామ అధికారిగా, ఒక ఆటగాడిగా వివిధ క్రీడా సంబంధమైన ఉద్యోగ అవకాశాలను ఈ వ్యాయామ విద్యతో సంపాదించుకోవచ్చు అని తెలియజేస్తూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికే కాక దేహదారుధ్యానికి పనికి వస్తాయని అభ్యర్థులు మెరుగైన ప్రదర్శన చేసి అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సిందిగా కోరుతూ పోటీలను అట్టహాసంగా ప్రారంభిస్తూ బెలూన్లను గాలిలోకి ఎగరవేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలమూరు విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్ మాట్లాడుతూ వ్యాయామ విద్యతో ఆటలలోనే కాకుండా ఫిట్నెస్ తదితర రంగాలలో అపారమైన ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలియజేసారు. మరొక గౌరవ అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని 100 మీటర్ల పరుగుతో ఆరంభించారు. వ్యాయామ విద్య ప్రవేశ పరీక్ష కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ అనుభవిజ్ఞులైన టెస్టర్ లతో, వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన వ్యాయామ అధికారులు, పలు క్రీడా అంశాలలో విద్యార్థులకు దేహదారుధ్య శారీరక పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేస్తూ తొలి రోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 713 దరఖాస్తు చేసుకోగా అందులో 531 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 181 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 285 మంది దరఖాస్తు చేసుకోగా 190 మంది పరీక్షలకు హాజరవుగా 95 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా పురుషుల విద్యార్థులకు 100 మీటర్లు, 800 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి బాస్కెట్బాల్, క్రికెట్ బాల్ బ్యాట్మెంటన్ కబడ్డీ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ వ్యాయామ విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రారంభ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఓ ఎస్ టి టు విసి డాక్టర్ హరికాంత్ శాతవాహన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, ఆచార్య ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డాక్టర్ సుధాకర్ రావు,ఆచార్య సునీల్ కుమార్, ఆచార్య దిలీప్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

# దీపాల కాంతుల్లో ఎస్సీ కాలనీ



**మీడియా టుడే గరిడేపల్లి మే 31:**
కీతవారిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో అందాకారంగా ఉండటం వలన గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథశీ ,ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి, ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ కాలనీలో ప్రతి స్తంభానికి స్ట్రీట్ లైట్ ఇవ్వటం జరిగింది .దీని ద్వారా ఎస్సీ కాలనీలో వెన్నెల మడుగుల వలె క్రాంతివంతమైన వాతావరణం కనిపించేలాగా చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ కి ఎస్సీ కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుడు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి ,మూడో వార్డు నెంబర్ బండారు అంజయ్య, బండారు రమేష్, వెంకట్ నర్సమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లావల రాములు, బండారు నరసయ్య, ఇంద్రపల్లి రాంప్రసాద్ నర్సింగ్ వీరాంజి ,దాసరి తిరపయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, జూన్ 01, 2026


# అంతర్జాతీయ బాలల దినోత్సవం

**'ప్రతి చిన్నారిని గౌరవిద్దాం... రక్షిద్దాం... వారి భవిష్యత్తును నిర్మిద్దాం.'**

**అనూరాధ రావు - అధ్యక్షురాలు బాలల హక్కుల సంఘం**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 31:**
జూన్ 1వ తేదీ ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటారు.పిల్లల హక్కులు, వారి సంక్షేమం మరియు భవిష్యత్తు గురించి అవగాహన కల్పించడం కోసం ఈ అంతర్జాతీయ బాలల దినోత్సవం. పిల్లలే దేశ భవిష్యత్తు అని అంటాం,కానీ ప్రపంచంలో ఇప్పటికీ కోట్లాది పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారు,, విద్యకు దూరం అవుతున్నారు, చాలా మంది చిన్నారులు బాలకార్మికులుగా మగ్గుతున్నారు, ట్రాఫికింగ్ కు గురైతున్నారు.ఎన్ని రకాల హింసలకు గురి అవుతున్నారో ఊహకు అందని నిజాలు.ఈ సమస్యలనుంచి పిల్లలను రక్షించడానికి ఈ దినోత్సవం



లక్ష్యం.అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి. బాలల హక్కులు కేవలం చట్టాలకే పరిమితమా? ఆ చట్టాలు కచ్చితంగా అమలు చేస్తేనే పిల్లలకు రక్షణ.జీరో ఫుడ్/ఆహారం లేని పిల్లల సంఖ్య మన దేశంలో అత్యధికంగా 6.7 మిలియన్లు ఉంది.గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లో మన దేశం 102 వ స్థానంలో ఉంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21గా ప్రకారం, 6-14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య మరియు రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం, 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ ప్రమాదకరమైన పనులలోనూ నియమించరాదు.మనం మనవంతుగా ఏమి చేయాలి అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకుంటే చిన్నారుల బాల్యం సురక్షితం.చిన్నారులను ఆకలి చావుల నుండి రక్షించాలి,ప్రతి చిన్నారికి విద్య అందేలా చర్యలు తీసుకోవాలి, బాల్య వివాహాల నుండి రక్షించాలి,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి, పిల్లలను బలవంతం, దుర్వినియోగం నుంచి రక్షణ కల్పించాలి,వారి కలలను ప్రోత్సహించి, వారి అభిప్రాయాలను విందాం. 'ప్రతి చిన్నారిని గౌరవిద్దాం... రక్షిద్దాం... వారి భవిష్యత్తును నిర్మిద్దాం.'బాలల దినోత్సవ శుభాకాంక్షలు!

# గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయండి

**ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బోరుబావులు మంజూరు చేయాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వినతి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న జిల్లా ప్రజలకు సర్వీసు రోడ్డు నిర్మించడంతో పాటు, దళిత, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి రుణాలు, పేద రైతులకు వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాగ్పూర్ – అమరావతి క్రాస్ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఉన్న 19.600 కిలోమీటర్ల నుంచి 33.200 కిలోమీటర్ల మార్గంలో రైతుల భూముల మధ్యలోంచి రోడ్డు నిర్మాణం జరిగిందని వివరించారు. దీనివల్ల పొలాలు రెండు భాగాలుగా విడిపోయి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు, పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు దారి లేకుండా పోయిందని , అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ భూములన్నీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమాండ్ ఏరియా కింద ఉన్నాయని, రోడ్డు నిర్మాణంతో వాగులు, కాలువలు దాటి పశువులను మేతకు తీసుకెళ్లడం ప్రజలకు, రైతులకు కత్తిమీద సాములా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారంగా హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.నిరుపేద దళిత, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం కేంద్ర బడ్జెట్ నుంచి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దినసరి కూలీలుగా ఉంటూ ఆర్థికంగా వెనుకబడిన యువత స్వయం ఉపాధి పొందేలా కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాధారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బాలాజీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను మంత్రికి అందజేశారు.అలాగే, సింగరేణి మండలం మాధారం గ్రామానికి చెందిన పేద ఎస్సీ, ఎస్టీ రైతుల వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. సరైన నీటి వసతి లేక, సొంతంగా బోరుబావులు తవ్వించుకునే స్తోమత లేక ఎంతోమంది పేద రైతుల భూములు బీడువారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలైన పీఎం-కుసుమ్ , పీఎంకేఎస్‌వై ద్వారా ఈ గ్రామంలోని అర్హులైన రైతులకు ఉచితంగా బోరుబావులు, పంపుసెట్లు మంజూరు చేయాలని విన్నవించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల దరఖాస్తులను పరిశీలించానని, కేంద్రం ఆదుకుంటే ఆయా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనూహ్యంగా మెరుగుపడతాయని నెల్లూరి కోటేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బోరుబావులు మంజూరు చేయాలి.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వినతి.ఖమ్మం జిల్లాలో

గ్రీన్ ఫీల్డ్ హైవే, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న జిల్లా ప్రజలకు సర్వీసు రోడ్డు నిర్మించడంతో పాటు, దళిత, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి రుణాలు, పేద రైతులకు వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాగ్పూర్ – అమరావతి క్రాస్ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఉన్న 19.600 కిలోమీటర్ల నుంచి 33.200 కిలోమీటర్ల మార్గంలో రైతుల భూముల మధ్యలోంచి రోడ్డు నిర్మాణం జరిగిందని వివరించారు. దీనివల్ల పొలాలు రెండు భాగాలుగా విడిపోయి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు, పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు దారి లేకుండా పోయిందని , అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ భూములన్నీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమాండ్ ఏరియా కింద ఉన్నాయని, రోడ్డు నిర్మాణంతో వాగులు, కాలువలు దాటి పశువులను మేతకు తీసుకెళ్లడం ప్రజలకు, రైతులకు కత్తిమీద సాములా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారంగా హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.నిరుపేద దళిత, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం కేంద్ర బడ్జెట్ నుంచి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దినసరి కూలీలుగా ఉంటూ ఆర్థికంగా వెనుకబడిన యువత స్వయం ఉపాధి పొందేలా కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాధారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బాలాజీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను మంత్రికి అందజేశారు.అలాగే, సింగరేణి మండలం మాధారం గ్రామానికి చెందిన పేద ఎస్సీ, ఎస్టీ రైతుల వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. సరైన నీటి వసతి లేక, సొంతంగా బోరుబావులు తవ్వించుకునే స్తోమత లేక ఎంతోమంది పేద రైతుల భూములు బీడువారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలైన పీఎం-కుసుమ్ , పీఎంకేఎస్‌వై ద్వారా ఈ గ్రామంలోని అర్హులైన రైతులకు ఉచితంగా బోరుబావులు, పంపుసెట్లు మంజూరు చేయాలని విన్నవించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల దరఖాస్తులను పరిశీలించానని, కేంద్రం ఆదుకుంటే ఆయా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనూహ్యంగా మెరుగుపడతాయని నెల్లూరి కోటేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విద్యా అధికారి


**వికారాబాద్ నూతన డీఈఓ అబ్దుల్ ఘనికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు**

**వికారాబాద్ మీడియా టుడే మే 31 :-**
వికారాబాద్ జిల్లాకు నూతనంగా జిల్లా విద్యా అధికారి (డీఈఓ)గా నియమితులైన శ్రీ అబ్దుల్ ఘని గారు, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి గారిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ ఘని గారిని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అభినందించారు. జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.విద్యా శాఖ అభివృద్ధిలో ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో విద్యారంగం మరింత పురోగతి సాధిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో జిల్లా విద్యా అధికారుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అబ్దుల్ ఘని గారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షిస్తున్న బిజెపి నాయకులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 31 :**
ఆర్మూర్ పట్టణంలో 35 వ వార్డ్ లో బిజెపి బూత్ అధ్యక్షులు తోట నారాయణ ఆధ్వర్యంలో మోడీ మన్ కీ బాత్ 134 ఎపిసోడ్ కార్యక్రమాన్ని విక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా నాయకులు కలిగొట గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. మన్ కీ బాత్ కార్యక్రమం అనంతరం కలిగొట గంగాధర్ మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమన్ని భారత ప్రధాని మోడీ విజయదశమి రోజు 2014 అక్టోబర్ 3 న ప్రారంభించడం జరిగిందని, ఈ కార్యక్రమం ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతున్నదని ప్రతి భారతీయ పౌరుడు విక్షించాలని అన్నారు. మోడీ రాజకీయాలకు అతీతంగా భారత దేశం లోని సామజిక సమస్యలు, క్రీడలు, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, దేశం కోసం విశేష కృషి చేసిన సాధారణ వ్యక్తుల గురుంచి మాట్లాడుతూ వారిని అభినందిస్తూ ప్రజలతో పలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. మనకి బత్ కార్యక్రమం ద్వారా ప్రతినెలా మోడీ ప్రజలకు మరింత చేరువ అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోమకొండ రవీందర్, అజయ్, మల్లయ్య పాల్గొన్నారు.

# టీపీసీసీ డాక్టర్స్ సెల్ ములుగు జిల్లా చైర్మన్‌గా డా. ఆనందపు రవిబాబు నియామకం


**మంత్రి సీతక్క చేతుల మీదుగా పత్రం అందజేత**



**ములుగు జిల్లా మే31(మీడియా టుడే)**
టీపీసీసీ డాక్టర్స్ సెల్, మెడికల్ & హెల్త్ వింగ్ ములుగు జిల్లా చైర్మన్‌గా మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆనందపు రవిబాబు నియామకమయ్యారు. ఈ మేరకు ఇటీవలే టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జారీ చేసిన నియామక పత్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) లబ్ధిదారునికి అందజేశారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎమ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని, డా. ఆనందపు రవిబాబుకు నియామక పత్రాన్ని అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ నియామక పత్రం అందజేత కార్యక్రమంలో పలువురు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అందులో:భానోత్ రవిచందర్ (ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్)రేగ కల్యాణి (ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్)కొండం రవీందర్ రెడ్డి (ఆత్మ కమిటీ చైర్మన్)ల్యాద శ్యామ్ రావు (మల్లంపల్లి సర్పంచ్)చెరుకూరి శ్రీకాంత్ రెడ్డి (మాజీ సర్పంచ్)పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ మరియు స్థానిక మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా మట్టేవాడ తిరుపతి నియామకం

**మంత్రి సీతక్క చేతుల మీదుగా పత్రం అందజేత**



**ములుగు జిల్లా మే31( మీడియా టుడే)**
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మట్టేవాడ తిరుపతి నియమి తుల య్యారు. టీపీసీసీ స్టేట్ ఎస్సీ సెల్ చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నియామకం ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మట్టేవాడ తిరుపతికి నియామక పత్రాన్ని అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు: మట్టేవాడ తిరుపతిఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్నమట్టేవాడ తిరుపతి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, దళిత సామాజిక వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు ఈ నియామక మహోత్సవ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఇంచర్ల సర్పంచ్ మునిపల్లి కుమార్ గౌడ్, పలువురు జిల్లా ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# "మేము మేజర్"




**తెలంగాణ రాష్ట్ర హిందూ సమితి(TRHS)తరపున**

**కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల విన్నపం**

**TRHS ఫౌండర్ - కటికల చంద్రకాంత్ ముదిరాజ్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 31:**
భారతదేశంలో ఒక యువతి, యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి చట్టపరంగా 18 సంవత్సరాలు పూర్తయితే మేజర్‌గా పరిగణిస్తారు.అయితే ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని,ఈ వయస్సును 20 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వానికి మా చిన్న విన్నపం. ఈ రోజుల్లో చాలామంది విద్యార్థులు 15 సంవత్సరాల వయస్సులోనే పదో తరగతి పూర్తి చేసి, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ చదువుతున్న సమయంలోనే 18 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. వెంటనే "మేము మేజర్" అని చెప్పి ప్రేమ వివాహాలు చేసుకుంటున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పెంచి పెద్ద చేసిన తర్వాత తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.అంతేకాకుండా, ఇటీవల కొంతమంది యువతులను ప్రేమ పేరుతో మోసం చేసి వివాహం చేసుకునే ఘటనలు కూడా పెరుగుతున్నాయని సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్న వయస్సులో భావోద్వేగాలకు లోనై జీవిత నిర్ణయాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురవు తున్నాయి. 18 సంవత్సరాల వయస్సులో చాలా మంది యువత ఇంకా చదువుల దశలోనే ఉంటారు. ఉద్యోగం, ఆర్థిక స్థిరత్వం, కుటుంబ బాధ్యతలు వంటి విషయాల్లో పూర్తిగా స్థిరపడకముందే పెళ్లి చేసుకోవడం వల్ల కుటుంబ జీవితం ఇబ్బందుల్లో పడే అవకాశాలుఉన్నాయి.అందువల్ల ప్రభుత్వం "18 సంవత్సరాలు మేజర్" అనే నిబంధనను పునఃసమీక్షించి, వివాహానికి కనీస వయస్సును 20 సంవత్సరాలకు పెంచాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

**ఇలా చేస్తే:**
యువ తకు మంచి--చెడు గురించి మరింత ఆలోచించే సమయం లభిస్తుంది. చదువు మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది .తల్లిదండ్రుల భావోద్వేగాలకు గౌరవం కలుగుతుంది. మోసపూరిత సంబంధాల నుండి యువతిని రక్షించే అవకాశం పెరుగుతుంది. ముఖ్యంగా లవ్ జిహాద్ వలలో పడకుండా మన అమ్మాయిల్ని కాపాడుకునే అవకాశం దొరుకుతుంది.వీలైతే తల్లిదండ్రులు 18 సంవత్సరాలు ఒక అమ్మాయికి నిండిగా పెళ్లి చేసేయండి

# ఉపాధ్యాయుల జీతాల్లో కోతలు విధించడం సమంజసం కాదు


**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (ప్రాఖూ) తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ డిమాండ్**



ఉపాధ్యాయుల జీతాల్లో కోతలు విధించడం సమంజసం కాదు: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( ప్రాఖూ) తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ డిమాండ్ చేశారు ప్రభుత్వ తీరుపై అభ్యంతరాలుపారదర్శకత లోపం: హెల్త్ కార్డులకు సంబంధించిన విధివిధానాలు (చీశీతీఎం) ప్రకటించకుండా, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ప్రీమియం వసూలు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ముందస్తు వసూళ్లు: అధికారికంగా కార్డులు జారీ చేయకుండా, పథకంపై పూర్తి సమాచారం ఇవ్వకుండానే జీతాల్లో కోత విధించడం ఉపాధ్యాయులను మోసగించడమేనని వారు ఆరోపించారు .ప్రభుత్వానికి చేసిన ప్రధాన డిమాండ్లునిధుల వెనక్కి మళ్లింపు: అప్పటి వరకు వసూలు చేసిన ప్రీమియం మొత్తాన్ని తిరిగి చెల్లించి, కార్డులు జారీ చేసి, విధివిధానాలు స్పష్టం చేశాకనే తిరిగి కోతలు చేపట్టాలని కోరారు. స్వేచ్ఛా ఎంపిక: ఈ హెల్త్ కార్డు పథకం ఇష్టం లేని వారికి దాని నుండి మినహాయింపు (Exemption) కల్పించాలని డిమాండ్ చేశారు. భార్యాభర్తల విషయంలో: ఇద్దరు ఉద్యోగులైన భార్యాభర్తల విషయంలో ఒకరి జీతం నుండే ప్రీమియం వసూలు చేయాలని సూచించారు. వయోపరిమితి పెంపు: యువతీ యువకులకి కూడా ఈ పథకం వర్తించేలా, డిపెండెంట్లకు వయోపరిమితిని 25 నుండి 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సమానత్వం: సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన ప్రీమియం విధానాన్ని అమలు చెయ్యాలి

# సూపర్ స్టార్ "కృష్ణ"జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు

**కొప్పునూరు ఎస్సీ బాలుర వసతి గృహసంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి**





**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 31**
చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి సినీ నటుడు సూపర్ స్టార్ "కృష్ణ" జన్మదినం సందర్భంగా ఆదివారం ఉదయం ఆయన జీవితంలోని కొన్ని మరపురాని మధురఘట్టాలను ఒక పత్రికా ప్రకటన ద్వారా సరదాగా పంచుకున్నారు. అల్లూరి సీతారామరాజు సినిమా చూసి తను కృష్ణఅభిమానినయ్యానని చెప్పుకొచ్చారు. అయన కేవలం సినిమాలలోనే కాదు నిజ జీవితంలో కూడా రియల్ హీరో అని ఎన్నో సందర్భాలలో నిరూపించుకున్నాడు. తెలుగు రాష్టాలలో ఎక్కడ ప్రజలకు ఏ విపత్తువచ్చినా,మిగతా హీరోల కంటే ముందుగా స్పందించి మిగతా హీరోల కంటే ఎక్కువ విరాళం ఇచ్చేవారు.అనుకొని పరిస్థితులలో విజయనిర్మలను రెండో పెళ్లి చేసుకున్నా 'నొప్పించక తానోవ్వక తప్పించుకు తిరుగువాడే ధన్యుడు సుమతి' అన్న చందంగా ఇద్దరు భార్యలతో జీవితంలో చివరవరకు కలిసి,మెలసి సహజీవనం కొనసాగించారు.ఒకప్పుడు మన తెలుగు సినీ పరిశ్రమలో అన్నీ బ్లాక్ అండ్ వైట్ సినిమాలే రిలీజ్ అయ్యేవి.కానీ,కృష్ణ తెలుగు సినీ రంగానికి ఈస్టుమాన్ కలర్,సినిమా స్కోప్,స్టీరియో పోనిక్ సౌండ్ సిస్టం లాంటి ఎన్నో విప్లవాలను దేశానికి,మరీ ముఖ్యంగా తెలుగు వారికి పరిచయం చేశారు.ఒకవేళ తాను నటించిన చిత్రం ఫెయిల్ అయ్యి కలెక్షన్స్ రాకపోతే,తనను నమ్మి సినిమా తీసిన నిర్మాత ఆర్థికంగా నష్టపోకూదనే ఉద్దేశంతో వాళ్ళు అడగకముందే తాను తీసుకున్న రెమ్యూనరేషన్ నిర్మాతలకు తిరిగి ఇచ్చేవాడంట.హిందీ ప్రముఖ హీరోలతో కూడా అనేక విజయవంతమైన చిత్రాలునిర్మించాడు.క్లాస్,మాస్ అనే తేడా లేకుండా తెలుగులో అందరు హీరోల కంటే ఎక్కువ సినిమాలలో నటించారు.మంచి మనుష్యులను దేవుడు చల్లగా చూస్తాడనే సనాతన దర్మం చెప్పే నమ్మకం ప్రకారం ఆయనకు మంచి సంతానం కలిగింది.కూతురు మంజుల సినీ నటిగా,నిర్మాతగా ప్రసిద్ధి.చిన్న కుమారుడు ప్రిన్స్ 'మహేష్ బాబు'కూడా తండ్రి అడుగుజాడల్లో నడిచి ప్రేక్షకుల చేత శబాష్అనిపించుకున్నాడు .రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక్కో ఊరు దత్తత తీసుకొని ఆ ఊర్లలో రోడ్లు,నీటిసౌకర్యం,బడి,గుడి లాంటి ఎన్నో కార్యక్రమాలు తన సొంత ఖర్చుతో చేపట్టి అందరి ప్రశంసలు అందుకున్నారు.సొంత డబ్బులు ఖర్చు చేసి తెలుగు రాష్ట్రాలలో కొన్ని వేల చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించి వారి మనస్సులో చిరస్థాయిగా నిలిచాడు.కేవలం సినిమాలలోనే హీరోలాకాకుండా,నిజ జీవితంలో కూడా హీరో అనిపించుకునే అలాంటి హీరోలు చాలా అరుదు.ఈ సందర్భంగా కృష్ణ పుట్టినరోజు శుభ సందర్భంగాశుభాకాంక్షలుతెలుపుతూ,ఇప్పుడు ఆయన లేని లోటు తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు అన్నారు.

# పోలీసు-ప్రజల సమన్వయంతోనే సురక్షిత సమాజం

**నాచారం పోలీసుల ఆధ్వర్యంలో "మీ సురక్ష -- మా భద్రత" అవగాహన కార్యక్రమం**




**ఉప్పల్, మే 31 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని పెంపొందించి నేరాల నివారణకు సహకారం అందించాలనే లక్ష్యంతో నాచారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ నరసింహ నగర్ కాలనీ కమిటీ హాల్‌లో "మీ సురక్ష -- మా భద్రత" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి పనివారు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్ల వివరాల ధృవీకరణ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, మహిళల భద్రత, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.నాచారం పోలీస్ స్టేషన్ డీఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబెల్లీ, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. నరసింహ నగర్, ఓల్డ్ మీర్పేట్, శాంతి నగర్ ప్రాంతాలకు చెందిన కాలనీ కమిటీ సభ్యులు, ఇంటి యజమానులు, నివాసితులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసు అధికారుల సూచనలు, భద్రతా మార్గదర్శకాలను తెలుసుకున్నారు.పోలీసులు, ప్రజలు పరస్పర సహకారంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్ట వచ్చని అధికారులు పేర్కొన్నారు. సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని వారు తెలిపారు. కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది.

## అగ్ని వీర్ కు మండల వాసి ఎంపిక



**ఆసిఫాబాద్, మే31( మీడియా టుడే ):**
ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన శ్రీమంతుల శైలజ వేణుగోపాల్ కుమారుడైన శ్రీమంతుల క్రాంతి కిరణ్ అగ్ని వీర్ కు ఎంపికయ్యాడు గత ఏడాది నవంబర్ 10 నుంచి 22 వరకు హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ర్యాలీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు శు క్రవారం రాత్రి ఫలితాలు విడుదల కావడంతో అగ్ని వీర్ కు ఎంపికయ్యాడు క్రాంతి కిరణ్ స్థానిక మోడల్ స్కూల్లో పదవ తరగతి వరకు చదివి కరీంనగర్ లోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ లో ఇంటర్ పూర్తి చేశారు వరంగల్ లోని కాకతీయ డిగ్రీ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

# నేడు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్



**నిర్మల్ మే 31 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఐఏఎస్ ఉత్తర్వుల ప్రకారం జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉండడం వల్ల జిల్లాలోని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు ఊరేగింపులు ధర్నాలు జరుపరాదాని నిషేదిత ఆయుధములు కత్తులు చాకులు కర్రలు జెండా కర్రలు దుడ్డుకర్రలు తుపాకులు ప్రేలుడు పదార్థములు వాడరాదని కోరారు.ప్రజలకు ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను లౌడ్ స్పీకర్ లు డీజే లకు అనుమతి లేదని అన్నారు.ఎవ్వరైనా నియమాలు ఉల్లంఘించిన అయితే 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# భైంసా బుద్ధ విహార్ వద్ద బుద్ధ వందన



**భైంసా మే 31 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా పట్టణంలోని నర్సింహ నగర్ లో ఉన్న బుద్ధ విహార్ వద్ద బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించారు ,ఉపాసిక ఉపసికలు కలసి ప్రత్యేకంగా బుద్ధ మూర్తికి అంబేద్కర్ రమాబాయి చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి పువ్వులు వేసి బుద్ధ వందనాలు చేశారు, అనంతరం తానూర్ మండలం బెంబర్ గ్రామానికి చెందిన బౌద్ధ ప్రజలు కలసి స్వీట్ అందచేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నడిగూడెం , మే 31(మీడియా టుడే):-**
స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రారంభించిన అనంతరం మొదటి బ్యాచ్ కావడం విశేషం. 20 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యను బోధించిన ఉపాధ్యాయులు పందిరి సుజాత, చంద్రశేఖర్, అప్పిరెడ్డి, నాగలక్ష్మి, సాజిదా, షహనాజ్, నాగేశ్వరరావు, భాగ్య రేఖ, కరుణ, చంద్రకళను పట్టు శాలువలతో ఘనంగా సన్మానించారు. తాము నేర్పిన విద్యతో తమ శిష్యులు ఉన్నత స్థాయికి ఎదగడం పదిమందికి సహాయపడే స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. జీవితంలో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. చదువు నేర్పిన గురువులను మరిచిపోకుండా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి ఆహ్వానించి ఘనంగా సన్మానించడం సంతోషదాయ కమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గీత, అనూష, సాయి ప్రశాంతి, కిరణ్మయి, స్రవంతి, రజని తదితరులు పాల్గొన్నారు.


# పరిగి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కె. మల్లేష్

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్**



**పరిగి మీడియా టుడే మే 31:-**
వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బదిలీపై వచ్చిన శ్రీ కె. మల్లేష్ గారు, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి గారిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పరిగి మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పౌర సేవల అందజేత, పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి అంశాలపై ఇరువురు చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీ కె. మల్లేష్ గారికి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిగి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 31:**
శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన కూచిపూడి నాట్యకళాకారిణి కుమారి అనఘా ప్రకాష్ శిష్య బృందం చే పూర్వరంగం, భో శంభో, తరంగం అంశాలను కళాకారులూ శాలివి, గంగిశెట్టి, ఆరిన, హాసిని, అవ్యక్త, సౌమ్య లు ప్రదర్శించి మెప్పించారు. హిందూపురం నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు విద్యాధరి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి తాళం, జాతి స్వరం, జనుత శబ్దం, అష్టపది, ప్రహ్లాద పట్టాభిషేకం, కృష్ణం కలయ సఖి, దశావతర శబ్దం, మండూక శబ్దం మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## గాలిపల్లి లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 31**

: ఇల్లంతకుంట మండలం గాలిపల్లి, గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అదివారం రోజు గ్రామ దేవత పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు నిర్వహించారు పోచమ్మ తల్లికి బోనాలను కుటుంబ సమేతంగా నెత్తిన బోనాలను ఎత్తుకొని,డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో పోచమ్మ ఆలయం వరకు పురవీదుల గుండా బోనాల తో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమలు చల్లి, నైవేద్యం సమర్పించి , ఒడి బియ్యం పోసి అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేశారు అనంతరం రెడ్డి సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబాలతో పాటు గ్రామంలోని అన్ని కుటుంబాలు క్షేమంగా ఉండాలని, వర్షాలు విస్తారంగా కురవాలని, పాడిపంట సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లీ అంటూ వేడుకున్నాము అని అన్నారు

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**- నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్ల నాయకులు,**

**కార్యకర్తలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దిశానిర్దేశం**



**ఉప్పల్, మే 31 (మీడియా టుడే ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సీకే గార్డెన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి కేటాయించిన నిధుల కారణంగా ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల సానుకూల స్పందన ఉందని పేర్కొన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీపై విమర్శలు


**గజ్వేల్ మే31(మీడియా టుడే )**



చాలా రోజులుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఈరోజు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడంతో పలువురు మహిళలు ఉపశమనం వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల సమయంలో ప్రకటించినట్లుగా కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం కూడా అందిస్తారని ఆశించిన వారికి నిరాశ ఎదురైంది.ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని, 18 సంవత్సరాలు నిండిన యువతులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు వాటి అమలులో స్పష్టత కనిపించడం లేదని అంటున్నారు.అలాగే, ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో భాగంగా ప్రయాణికుల సంఖ్య పెరిగినా, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు కేవలం రెండు సార్లు మాత్రమే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహించారని, అది కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే ఖండన

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పీ.శశిధర్ రెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు,ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి మాజీ మంత్రిని టార్గెట్ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరచడం ఆయన అవివేకానికిని దర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయటం చేతగాక ప్రతి పక్ష నాయకులపై నోటి దురుసుతో కించ పర్చటం తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఈలాంటి వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం అసమర్థత పాలనపై బావ బావ మరుదులు,మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు లు కృష్ణార్జునల వలె కాంగ్రెస్ కౌరవ పాలనపై యుద్ధం చేస్తూ ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ మన్ననలు పొందుతూ ప్రతీ గ్రామంలో బి ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గ చూపుతున్నారని ఆయన అన్నారు. వచ్చి ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దెనెక్కడం ఖాయమని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

# లోటుపాట్లు లేకుండా సీఎం పర్యటన కు ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31( మీడియా టుడే):** జూన్ 1న జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్ ,యూవరాజ్ మామ్మట్ , సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ,డిఆర్ఓ దాసరి వేణు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీ లోని కొత్తగుడ గ్రామంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ,రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం గిరిజనులతో ,గ్రామ పటేల్ లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు , అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హెలిప్యాట్ వద్ద ,బహిరంగ సభ ఆర్ అండ్ బీ శాఖ అధికారులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సంబంధిత శాఖల సమన్వయంతో సీఎం పర్యటన ను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# ఈ హెచ్ఎస్ టి అమలు చేయాలని డిమాండ్

**హెల్త్ కార్డ్స్ మార్గదర్శకాలు విడుదల చేశాకే వేతనాలలో మినహాయించాలి.**

**నిర్బంధంగా అమలు చేయకుండా ఐచ్ఛికంగా అవసరమున్న ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్.**

**పిఆర్ టియు మర్కూక్ మండల అధ్యక్ష లు రెబల్లి శ్రీనివాసరావు**

**ప్రధాన కార్యదర్శులు తుమ్మ కుమార్ .**

**మర్కూక్ మే 31(మీడియా టు డే )**

ఉపాధ్యాయుల చిరకాల వాంఛ హెల్త్ కార్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల అనుమతి లేకుండా ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా మనం దరఖాస్తు చేయకుండా మన డబ్బులు కట్ చేసుకోవడం దోపిడీకి ప్రభుత్వ అహంకార పూరిత పరిపాలనకు నిదర్శనం. మనకు రావలసిన డిఏలు పి ఆర్ సి లు ఇయ్యకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించకుండా ఉపాధ్యాయ ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ పేరు మీద విధానాలు ఖరారు కాకముందే డబ్బులు వసూలు చేయడం ఉపాధ్యాయ వర్గాలను మోసం చేయడమే అవుతుంది.ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల అసంబద్ధ వైఖరిని ఇప్పటికైనా మానుకోవాలని సరైన విధివిధానాలను ప్రకటిస్తూ హెల్త్ కార్డు అమలు చేసే విషయంలో ఉపాధ్యాయులకు ఇబ్బందులకు గురి చెయ్యొద్దనిడిమాండ్ చేస్తూ ఇకనైనా ఉపాధ్యాయులందరం ప్రభుత్వ వ్యతిరేక కార్యాచరణకు సిద్ధంగా ఉండాల్సిందిగా తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే ఈ హెచ్ ఎస్ పై విధివిధాలను రూపొందించాలని నిర్బంధమైన చెల్లింపు లేకుండా ఐచ్చికంగా అవసరమన్న ఉపాధ్యాయులకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని భార్యాభర్తలు ఇరువురు ఉపాధ్యాయులను సందర్భంలో ఒక్కరికి మాత్రమే ప్రీమియం చెల్లించబడేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఏఏ ఆసుపత్రుల్లో ఏ ఏ వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుందో ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా ప్రతి ఉపాధ్యాయుని బేసిక్ వేతనం నుండి 1.5 శాతం కోత విధించడం సరైన విధానం కాదని, ఇప్పటికైనా సరైన మార్గదర్శకాలు ప్రకటించి అందరి ఆమోదయోగ్యంతో ఈ హెచ్ ఎస్ టి అమలు చేయాలని పిఆర్ టి యు మర్కూక్ మండల శాఖ అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ డిమాండ్ చేశారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష

**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే31( మీడియా టుడే ):** జిల్లాలో జూన్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ముఖ్యమంత్రి భద్రత అధికారులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి భద్రత అధికారులు శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు, జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా ఎస్.పి. నితికా పంత్, ఆదిలాబాద్ ఎస్.పి. అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భద్రత అధికారులు సమీక్షిస్తూ కెరమెరి మండలం కొలామ్, కొఠారి లలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా వస్తున్నందున తెలిపారు వద్ద అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు సమీపంలో బహిరంగ సభ స్థలం వద్ద 2 అగ్నిమాపక చకటాలు



అందుబాటులో ఉంచాలని, ముఖ్యమంత్రి పర్యటనలో విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని, వైద్యాధికారులు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచి నిపుణులైన వైద్యులను, సిబ్బందిని నియమించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు --సంక్షేమం అందాలి

**ఖమ్మం మే 31**



ఖమ్మం నగరం: అర్హులైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు సంక్షేమం అందించాలని నిర్ణయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టిఎన్ జి ఓ (ఈ) బ్లాక్ కాలనీ 22వ వార్డు లో ఉంటున్న నేను అనగా తెలగమళ్ళ గోవిందు రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేస్తూ తిరుమలాయపాలెం మండలంలో ఆటో కి మైకులు కట్టుకొని తెలంగాణ రాష్ట్రం అవసరాన్ని గురించి గ్రామ గ్రామాన వీధి వీధిన ప్రచారం చేశాను .2002 ప్రాంతంలో తిరుమలాయ పాలెం మండలం తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ జేఏసీ పక్షాన ఎం. స్వామిగౌడ్, దేవి ప్రసాద్, ఖమ్మం జిల్లా జేఏసీ నాయకులు కూరపాటి రంగరాజు, ఏలూరి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కనకచారి, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా ఉన్న ప్రొఫెసర్ కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె, వంటావార్పు మానవహారం సభలుసమావేశాలు ర్యాలీలు ధర్నాలు వంటి అనేక కార్యక్రమాలు నాయకత్వం వహించి నిర్వహించడం జరిగింది. అక్కడి నుండి ట్రాన్స్ఫర్ లో ఇల్లేందు సత్తుపల్లి తదితర మండలాల్లో ఉద్యోగ నిర్వహణ నిమిత్తం వెళ్లడం వల్ల ఆయా మండలాల్లో కూడ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమ్ లో చాలా చురుకుగా పాల్గొన్నాను. వాస్తవానికి సత్తుపల్లి పరిసర ప్రాంతాలు మొత్తం పక్కనే ఉన్న ఆంధ్ర ప్రాంత సంస్కృతి కలిగిన వాళ్లు ఎక్కువగా ఉంటారు అటువంటి క్లిష్టమైన ప్రదేశంలో కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని భుజానే వేసుకొని కీలకంగా పని చేశాను. 2014లో తెలంగాణ సంబరాల కమిటీ అధ్యక్షులుగా భద్రాచలం మొబైల్ కోర్టు జడ్జి, సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల అధికారిగా ఉన్న వి. వెంకటాచారి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర సాధన ప్రశంసా పత్రాన్ని నాకు బహుకరించారు. నేను రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఒక చిన్న ఉద్యోగాన్ని చేసుకుంటూ కూడ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నా వంతు సహాయ సహకారాన్ని అందించడం జరిగింది. ఇప్పుడు నా వయసు 66 సంవత్సరాలు నేను రిటైర్డ్ అయి దాదాపుగా ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయుటకు లేదా కొన్ని సంక్షేమ పథకాలను ఇవ్వడానికి నిర్ణయించడం చాలా సంతోషదాయకం అందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిర్ణయించిన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు ధన్యవాదాలు . 2014 వరకు జరిగినటువంటి తెలంగాణ ఉద్యమంలో నిజంగా పని చేసినటువంటి వారికి మాత్రమే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలని అందుకు తగిన విధంగా రూపకల్పన చేయాలని కోరుతున్నాం. మొదటి కేటగిరి తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసినటువంటి వారి కుటుంబాలకు ఇవ్వాలి రెండోది తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న క్రమంలో అక్రమ కేసులు నిర్బంధాలకు గురైనటువంటి వారికి అంగవైకల్యానికి అనారోగ్యానికి ఆర్థిక ఇబ్బందులకు గురైన వారికి ప్రాధాన్యమివ్వాలి. తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తున్నప్పటికీ ఎటువంటి కేసులు లేకపోయినప్పటికీ వారి కార్యక్రమాలకు సంబంధించి తెలంగాణ పోలీస్ ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ల దగ్గర వారికి సంబంధించిన సమాచారం ఉండి ఉంటుంది. దాని ప్రకారంగా కూడ వారు తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించబడాలని ఆ విధంగా చేసినట్లయితే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినటువంటి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్మికులు, పెన్షనర్స్, మహిళలు కూడా తగిన గౌరవాన్ని గుర్తింపుని పొందడానికి అవకాశం కల్పించినవారు అవుతారని తెలుపుచున్నాను. ఎందుకంటే నేను తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినప్పటికీ కొన్ని సందర్భాల్లో పోలీస్ స్టేషన్ లోకి తీసుకుపోయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి పోలీస్ అధికారులు మానవతా దృకృథంతోనే ఉద్యోగుల మీద కేసులు అయితే ఉద్యోగానికి ఇబ్బంది వస్తుందని చెప్పి కేసులు పెట్టకుండ మమ్మల్ని కాపాడారు కాబట్టి తెలంగాణ ఉద్యమంలో అంతకంటే ముందు 610 జీవో అమలు చేయాలని తెలంగాణ 10 జిల్లాలలో ప్రచార జాత కార్యక్రమం జరిగింది. అప్పటినుండి తెలంగాణ వచ్చేవరకు అనేకమంది ఉద్యోగ" నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు --సంక్షేమం అందాలి" ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రం కోసం సకల జనుల సమ్మె,సాగరహారం,మిలీనియం మార్చ్ వంటి అనేక కార్యక్రమాలలో అహర్నిశలు కృషి చేశారు వారికి సాధించిన తెలంగాణలో తగిన విధంగా గౌరవం ప్రతిఫలాలు అందించాలని కోరుకుంటున్నాను. మీ తెలగమళ్ళ గోవిందు. రిటైర్డ్ ఉద్యోగి రెవెన్యూ డిపార్ట్మెంట్. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రశంస పాత్ర గ్రహీత . ఖమ్మం.

# బిజెపి శిక్షణ తరగతుల ముగింపు

**మెదక్ జిల్లా మీడియా టుడేమే, 01**

బిజెపి జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ 2026 నిన్న శనివారం నుండి ఆదివారం సాయంత్రం వరకు నిర్వహించినటువంటిఈ ప్రశిక్షణకు ముగింపు పలికెందుకు ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జ. అంజి రెడ్డి రావడం జరిగింది. సైదాంతిక భూమిక, బిజెపి చరిత్ర వికాసం, కార్య విస్తరణ పై మన ఆలోచన, మన కార్య పద్ధతి, భావజాల పరివార క్షేత్రాలు, కార్యకర్త వికాసం మరియు బాధ్యతలు, దేశం ఎదుర్కొంటున్న రాజకీయ సామాజిక సవాళ్లు, మోడీ ప్రభుత్వంలో పేదల సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధి పొలాలు 100% లబ్ధిదారుల సంతృప్తి, సోషల్ మీడియా ప్రాముఖ్యత మరియు కొత్త సాంకేతిక పరిజ్ఞానం మరియు మీడియా నిర్వహణ మరియు ఏర్పాట్లు, వ్యవహారిక ఆలోచనలు, బూత్ నిర్వహణ మన్ కీ బాత్ మరియు ౫×=, గీత్ వంటి 12 అంశాల పైన రాష్ట్ర పార్టీ నుండి 12 మంది వక్తలు వచ్చి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ గారు జిల్లా ప్రతిక్షణ ప్రభారి కట్ట సుధాకర్ రెడ్డి, బసవరాజు జిల్లా ఇంచార్జీ బొక్క నరసింహారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సంఘసాని సురేష్, శ్రీనివాస్ పంజా విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు కొండల్ రావు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్ సీనియర్ నాయకులు పబ్బ సత్యం మహిళా మోర్చా నాయకులు కవిత రెడ్డి, చంద్రకళ,అనంత లక్ష్మి జిల్లా నాయకులు మండల పట్టణ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాకు మంత్రి జూన్ 2న రాక

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మెదక్ జిల్లాలో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం అతిథులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుండగా జిల్లాలో జరిగే ప్రధాన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# ఐఐఐటి. బాసరకు ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ కావడం పట్ల హర్షం







**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**

హవేలీ ఘనపురం మండల పరిధిలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు రవితేజ మరియు దివ్య త్రిబుల్ ఐఐటీ బాసర లో ఎంపిక కావడం పట్ల.హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి ఎంఈఓ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ హర్షం వ్యక్తం చేశారు.2026 విద్యా సంవత్సరం నిన్న రాత్రి ప్రకటించిన సెలెక్టెడ్ లిస్ట్ లో పిఎంశ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి విద్యార్థులు రవితేజ మరియు దివ్య సీటు సాధించాలని ఆయన తెలిపారు . విద్యార్థులు పట్టుదల సమయపాలన క్రమశిక్షణతో ప్రతిరోజు కష్టపడి బాసర త్రిబుల్ ఐఐటీ లో సీట్. పొందారని వాళ్ళ విద్యాభ్యాసం ఉన్నత స్థాయిలో కూడా మంచి స్థానంలో ఉండాలనీ వారి భవిష్యత్తు టెక్నికల్ రంగంలో మంచిగా రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు.పాఠశాలపాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఉపాధ్యాయ బృందం సందీప్ కృష్ణ , మల్లారెడ్డి , పంతంగి శ్రీనివాస్ , కొండల్ రెడ్డి మిగతా ఉపాధ్యాయ బృందం పోషకుల తల్లిదండ్రులు ఆప్ కమిటీ మరియు గ్రామస్తులు బాసర ఐఐటీ లో సీట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

# 20 మంది విద్యార్థులకు IIIT బాసర లో సీట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 31**



సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని రహీంఖాన్ పేట్ మోడల్ స్కూల్ లో చదివిన 20 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక " ××ఌ " యూనివర్సిటీ – బాసర" లో సీట్లు సాధించి పాఠశాలకు గర్వ కారణంగా నిలిచారు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్ల ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి. గంగాధర్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు

# అన్నదమ్ములకు ఒకేసారి ఆర్మీ ఉద్యోగం

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మే 31)**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం అపరాజపల్లి గ్రామం లోని ఒకే కుటుంబానికి చెందిన గోగు కుమార్ ఇద్దరు కుమారులు రణధీర్ పూర్ణచందర్ ఇద్దరు కుమారులు ఒకరు ఐటిఐ లో మరో కుమారుడు ఇంటర్ అర్హతతో ఇండియన్ ఆర్మీ టెక్నికల్ మరియు జనరల్ విభాగాలలో ఆర్మీ ఉద్యోగం సంపాదించారు ఇద్దరు కుమారుల ఆర్మీ జాబ్ రావడంతో తన తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషపడ్డారు.

# మేడ్చల్ డీఈఓగా రేణుకా దేవి నియామకం

**నేడు బాధ్యతల స్వీకరణ**

**మహబూబ్‌నగర్‌కు విజయకుమారి బదిలీ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (మీడియా టుడే),మే 31: రాష్ట్ర విద్యాశాఖలో చేపట్టిన బదిలీలు, పోస్టింగ్‌లలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈఓ) జి. రేణుకా దేవి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా డీఈఓగా విధులు నిర్వహిస్తున్న జి. రేణుకా దేవిని మేడ్చల్ జిల్లాకు బదిలీ చేయగా, మేడ్చల్ జిల్లా డీఈఓగా పనిచేస్తున్న ఐ.విజయకుమారిని మహబూబ్‌నగర్ జిల్లా డీఈఓగా బదిలీ చేశారు. విద్యాశాఖలో పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ మార్పులు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.జి. రేణుకా దేవి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె రాకతో జిల్లా విద్యాశాఖ పరిపాలనలో కొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నట్లు విద్యాశాఖ వర్గాలు భావిస్తున్నాయి. నూతన డీఈఓగా బాధ్యతలు చేపట్టనున్న జి. రేణుకాదేవి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నూతన విద్యా సంవత్సర కార్యక్రమాల సమర్థ అమలు, ఉపాధ్యాయులు--విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. తాజా బదిలీలతో మేడ్చల్ జిల్లా విద్యాశాఖలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుండగా, విద్యాశాఖ వర్గాల్లో ఈ మార్పులు చర్చనీయాంశంగా మారాయి.

# ఉద్యోగస్తుల వేతనం పై కోత విధించడం పై తీవ్రం అభ్యంతర వ్యక్తం చేసిన పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



ఆర్థిక శాఖ అత్యుత్సాహం....తీవ్రంగా ఖండించిన పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ .మల్లారెడ్డిసిఎం, డిప్యూటీ సిఎం జోక్యం చేసుకొని కోతలను రద్దు చేయాలి.ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నందవరం రఘుబాబు నరేందర్ రెడ్డి , సుభాష్ రెడ్డిలు ఆదివారం రోజు మెదక్ జిల్లా కేంద్రం లో మాట్లాడుతూ ..హెల్త్ కార్డ్స్ గురించి విధివిధానాలు ప్రకటించక ముందే. ఉద్యోగ ఉపాధ్యాయులు 1.5 శాతం డిటెక్షన్ చేయడం చాలా దారుణమని వారు అన్నారు. విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. జీఓజ ఒప్పందం ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. కానీ ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు.. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు.నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో.. ..అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలిపేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# నిష్పక్షపాత విధులే పోలీసుల లక్ష్యం

**రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం**

**మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పాల్గొన్న ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ సూచించారు. రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల స్వీకరణ నుంచి కేసుల దర్యాప్తు వరకు ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గస్తీ నిర్వహణ, డయల్–100 కాల్స్‌పై స్పందన, ఫిర్యాదుల పరిష్కారం, బాధితుల ఇంటి వద్దకే వెళ్లి కేసుల నమోదు వంటి అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని, పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని ఎస్పీ సూచించారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలపై స్పందిస్తూ అందుబాటులో ఉండాలని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.రాష్ట్ర పోలీసు శాఖ ప్రజాసేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఫిర్యాదులు, కేసులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమయానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు బలమని, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐ లు రాజశేఖర్ రెడ్డి, మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, ఎసై లు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి 30 వరకు మెదక్ జిల్లాలో సెక్షన్ 30, 30(ఎ) అమలు

**అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిషేధం - శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలి : జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 2026 జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.ఈ కాలంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు.ప్రజల లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతిభద్రతల చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు తరలింపు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి**

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 31**



రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు తమకూర్చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ధాన్యం కొనుగోలు నిర్వహణపై కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు వరకు 65,116 మంది రైతుల నుండి3,11,238.640 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసి ముగించడం జరిగిందని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నట్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించేలాపటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు... రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలనీ స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

మీడియా టుడే

సోమవారం, జూన్ 01, 2026

## భగవద్గీత మనందరి జీవిత గీత-కల్వ మనోహర్



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 31

కల్వకుర్తి పట్టణంలో వేసవి సెలవులలో భాగంగా చిన్నారులకు శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు విశ్వహిందూ పరిషత్ కల్వకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత భగవద్గీత శిక్షణ కార్యక్రమం ఈరోజుతో ముగిసింది ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వ మనోహర్ గారు మాట్లాడుతూ భగవద్గీత ఒక ఆధ్యాత్మిక పుస్తకం కాదని మనందరి జీవితాలను మార్చే జీవన రేఖా జీవిత గీత అని చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం నాకు ఎంతో ఆనందం కలిగించిందని వచ్చే ఏడు ఇంకా గొప్పగా నిర్వహిస్తామని సంతోషం వ్యక్తం చేశారు శిక్షణలో భాగంగా దాదాపు 50 మంది చిన్నారులకు ఉచితంగా భగవద్గీత హనుమాన్ చాలీసా గోవింద నామాలు నేర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి భగవద్గీత శిక్షకురాలిగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్యహనుమాన్ చాలీసా శిక్షకురాలిగా వరలక్ష్మి గోవింద నామాలు శిక్షకురాలుగా గన్నోజు అరుణనేతృత్వం వహించడం జరిగిందిభగవద్గీతలో ప్రథమ బహుమతి చిన్నారి గన్నోజు సాహుతేజ్ హనుమాన్ చాలీసాలో ప్రథమ బహుమతి చిన్నారి సాయిచరణ్ గోవింద నామాలలో బహుమతి చిన్నారి రుద్ర అరుష్పొందారు చిన్నారులంతా కూడా ఎంతో శ్రావ్యంగా ఆలకించారుఈకార్యక్రమంలో కృష్ణయ్య సార్ సుధాకర్ సార్ మహిళలు వృద్ధులు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికులకు 12 వేల ఆర్థిక సాయం హామీ తక్షణమే అమలు చేయాలి

**-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్**

**ఏఐటియుసి అనుబంధ ఆటో యూనియన్ నేతృత్వంలో**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆటో కార్మికుల సంతకాల సేకరణ.**

మహబూబ్‌నగర్. మే31(మీడియా టుడే):-



2023 తెలంగాణ సాధారణ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ 12 వేల ఆర్థిక సాయం తక్షణమే జూన్ రెండు తెలంగాణ రాష్ట్ర సాధన దినోత్సవం రోజునైన అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు 12 ఆర్థిక సాయం హామీ అమలులో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటన్,న్యూ బస్టాండ్, రైల్వే స్టేషన్, మెట్టుగడ్డ తదితర ప్రాంతాల్లోని ఆటో స్టాండ్ ల దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆటో కార్మికులతో సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్ కి 12000 ఆర్థిక సాయం అందిస్తామని, ఆటో కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సింగల్ పర్మిట్ పాలసీ, ట్రాఫిక్ చాలన్ల రాయితీ, మరియు యాక్సిడెంట్ల ఇన్సూరెన్స్ లాంటి అనేక వాగ్దానాలు చేసి ఆటో కార్మికుల ఓట్లు దండుకున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 30 నెలలు గడుస్తున్నా అమలులో మాత్రం తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.స్వయం జీవనోపాధికై ఆటో రంగం పై లక్షలాదిమంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికులు తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటున్నారని అన్నారు. తగిన ఉపాధి అవకాశాలు లేక పేద కుటుంబాల నిరుపేద యువకులు ఈఎంఐ ద్వారా ఆటోలు కొనుగోలు,అద్దె ఆటోలు నడుపుతున్న ఆటో కార్మికులకు ప్రయాణికులు లేక అప్పుల ఊబిలోకి వెళుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికి 94 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అడ్డదిడ్డంగా పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలతో ఆటో కార్మికుల జీవన విధానం ధ్వంసం అవుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో ఓలా,ఉబర్ సంస్థల నుండి రక్షణ,నియంత్రణ కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. లేనిచో ఆటో కార్మికుల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు అర్జున్,అంజి, ఖాజా,భీముడు, సాయిలు,రాజు,గిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో, ఆర్డీవో తాసిల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే.ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

మెదక్ జిల్లా మీడియా టుడే మే 31



సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ .. జూన్ -02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఆర్డీవో తాసిల్దార్ కార్యాలయాల్లో అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ రేపు కలెక్టరేట్ కార్యాలయంలోఆర్డీవో తాసిల్దార్ కార్యాలయలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు

**వరి కొనుగోల్లపై బిజెపి బిఆర్ఎస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయి**

**వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



నిజామాబాదు మే31 (మీడియా టుడే ప్రతినిధి)

రాష్ట్రంలో రభి లో జరుగుతున్నటువంటి వరి కొనుగోలపై గత మూడు నాలుగు రోజులుగా ఒకపక్క బిజెపి మరోపక్క బిఆర్ఎస్ సంబంధించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో చేసినటువంటి పని పైన కేవలం ప్రజలను రైతులను తప్పుదోవ పట్టించాలన్న ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తూ కల్లాల దగ్గరకు వెళ్తూ బిజెపి వాళ్ళ రైతు గోసా అని బిఆర్ఎస్ వాళ్ళు రైతులను గవర్నమెంట్ మోసం చేస్తుందని ఈ విధంగా అసత్య ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బహుశా ఇది ఐదవ సీజన్ కొనుగోలు చేస్తున్నాం ఈ ఐదు సీజన్లలో ఎప్పుడు కూడా రైతుకు ఇబ్బంది పరిస్థితి కలగకుండా చూసుకున్నాం ఈ మధ్యకాలంలో కొంత లారీల కొరతతో రైస్ మిల్లర్ల ఇబ్బంది పెట్టిన సందర్భంగా కొంత ఇబ్బంది అయిన మాట నిజమే కానీ ఎక్కడ రైతుకు మేము కొనుగోలు చేయమని కానీ గతంలో కేసీఆర్ చెప్పినట్టు వరి వేసుకుంటే ఉరే అని గాని ఇలాంటి మాటలు మా ప్రభుత్వం గానీ మా ముఖ్యమంత్రి గాని మాట్లాడిన సందర్భం లేదు కానీ ఒకపక్క బీజేపీ నాయకులు కేంద్రంపై పోరాట వలసిన బిజెపి నాయకులు ఇక్కడ ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడుతున్న విధానం చూస్తుంటే వాళ్ళ అనాలోచిత విధానానికి ఇదొక మచ్చుతునక ఎందుకంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వరి కొనుగోలు చేస్తుంటే ఎంఎస్పి ధర నిర్ణయిస్తుంది ధర ని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వానికి కొనుగోలు చేసే బాధ్యత ఎందుకు తీసుకోదని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం మన రాష్ట్రంలో 1,50,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ చేస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం 30 వేల టన్నులు మాత్రమే మేము తిరిగి తీసుకుంటామని చెప్పిన విధానం ఏదైతే ఉందో దీనిపై మాట్లాడావలసిన బాధ్యత ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు లేదా అనే నేను అడుగుతున్నాను ఆకాశం పై ఉమ్మేస్తే మన మీదే పడతాదని గుర్తుంచుకోవాలని బిజెపి వాళ్లకు హితవు పలుకుతూనే మరొక మన జిల్లాకి సంబంధించినటువంటి మాజీ మంత్రివర్యులు నిన్న నాగిరెడ్డి పల్లి మండలంలో వరి కాల్లలకు వెళ్లి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు ఆయన పది సంవత్సరాల కాలంలో ఇలాంటి సంఘటన జరిగనట్టుగా ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడునట్టుగా మాట్లాడుతున్నారు మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల దగ్గర రైతులను ఎంత కట్ చేసుకున్న మేము ఒప్పందమే అని లెటర్లకు ఉసిగొలిపింది మీరు కాదా ? అప్పుడు మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల ఉసురు పోసుకున్నది మీరు కాదా ? ఈరోజు కచ్చితంగా వర్షాకాలంలో బోనస్ ఇస్తున్నాం రబిలో కొనడం ఇది మూడో సీజన్ అక్కడక్కడ కొన్నిచోట్ల ఉన్నది అది కూడా ఈ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఆపేసా పరిస్థితి ఎందుకంటే దాదాపు 95% శాతం పూర్తయినటువంటి పరిస్థితి కానీ ఇవేవీ ఎరగనట్టు ఏదో ఒక సెంటర్లో చిన్న చిన్న ప్రాబ్లమ్స్ తో మిగిలిపోయిన సెంటర్లోకి వెళ్లి ఆ సెంటర్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారని చెబుతున్న విధానం ఏదైతే ఉందో నువ్వు ఆత్మ పరిశీలన చేసుకో ప్రశాంత్ రెడ్డి మీ నాయకుడు కేసీఆర్ మాట్లాడినప్పుడు మీరేం చేశారు వరి అంటే ఉరే అన్నప్పుడు ఎందుకు మాట్లాడలేరు వారేసుకుంటే ఊరే అన్నప్పుడు మా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అప్పుడే ఒక నిర్ణయం తీసుకొని ఎంత కష్టమైనా రైతుల దగ్గర మేము కొనుగోలు చేస్తామని చెప్పి ఈరోజు వరి కొనుగోలు చేస్తూ వెంట వెంటనే డబ్బులు ఇస్తున్న పరిస్థితి చూస్తున్నాం ఒకపక్క సెంట్రల్ గవర్నమెంట్ ఒకపక్క మీరు (బిఆర్ఎస్ ) తప్పుచేసి ఈరోజు ఈ స్థితికి కారణం మీరు కాదా ? మీరు ఉన్నప్పుడు మూడు నాలుగు సంవత్సరాల వరి ధాన్యాన్ని రైస్ మిల్లులో ఉంచడం ద్వారా రైస్ మిల్లు గోదములలో ఖాళీ లేకపోవడంతో కొంచెం ఆలస్యం తప్ప వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉన్నటువంటి సుదర్శన్ రెడ్డి ఎప్పటికప్పుడు దీనిపైన సమీక్షిస్తూనే ఉన్నారు ప్రశాంత్ రెడ్డి మీకు జ్ఞానం ఉండాలి బుద్ధి ఉండాలి మీ సొంత గ్రామంలోనే చుట్టుపక్కల రైస్ మిల్లు దగ్గర గోధుమలు లేవంటే నీ గ్రామంలో ఉన్నటువంటి ఆగిపోయిన రైస్ మిల్లు తీసుకొని ఎప్పటికప్పుడు అందులో కూడా మేము స్టోరేజ్ చేస్తున్న విధానం మీకు కనిపించకపోతే ఏమని మాట్లాడాలి ప్రశాంత్ రెడ్డి మీరు ఆలోచన చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లితే గత పది సంవత్సరాలుగా నువ్వు చేసిన తప్పులను నీది నీవే గుర్తు చేసుకున్న వాడు అవుతావన. ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఖచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం మీకు కొంచెం ఇబ్బంది జరిగిందేమో కానీ ఈ ప్రభుత్వం కొనుగోలు చేయమని ఎప్పుడు చెప్పలేదు ఈ రాష్ట్రంలో ఉన్న చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ఇబ్బంది పడవలసిన అవసరం లేదు పగటివేష గలలా వస్తున్నా బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాటలు నమ్మాల్సిన అవసరం లేదు మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంది మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని రకాల లాభాలు చేయాలని చూస్తున్నాడు అవన్నీ మీకు అందేల మేము చూస్తాం బాల్కొండ నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాల రైతులకు చెబుతున్నా ఎక్కడన్నా మీకు వరి కొనుగోలు కేంద్రంలో ఇబ్బంది ఉంటే మాకు చెప్పండి మా నాయకులకు చెప్పండి గత నెల రోజులుగా అదే పని మీద ఉన్నాం ఇంకో వారం రోజులు అదే పనిపై ఉండి పూర్తి చేస్తాం ఈ సెంటర్లో ఇబ్బంది అని చెప్పితే అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి సమన్వపరిచే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటది రైతుల శ్రేయోభిలాషులుగా అది నా బాధ్యత ఒక ప్రకటన ద్వారా అన్నారు.ఈ కార్యక్రమంలోకమ్మరపల్లి అధ్యక్షులు బోనగిరి భాస్కర్ మాజీ అధ్యక్షులు సుంకేట రవి మాజీ డీసీసీ తిప్పి రెడ్డీ శ్రీనివాస్ కమ్మరపల్లి టౌన్ అధ్యక్షులు సాల్లూరి గణేష్ కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి పడగల గ్రామ సర్పంచ్ రాజు అక్లూర్ గ్రామ సర్పంచ్ జనార్ధన్ అంక్సపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నరేష్ గోపాల్ అరవింద్, బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**15 ఏళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు - ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**బాల్య స్నేహాలను మళ్లీ పునరుద్ధరించిన మాజీ విద్యార్థులు**

**సంతోషోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం**



యాచారం, మే 31, (మీడియా టుడే)

మండలం నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాఊ) 2010--2011 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం డిఎస్ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు.విద్యార్థి ధశ ఎంతో అమూల్యమైనది మధురానుభూతి కలిగినది అని పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమలో మరో మారు వ్యక్తిగత పరిచయాలు వృత్తి వారి జీవన విధానం తదితర అంశాలను పరిచయం తో పాటు చర్చించుకున్నారు.అనంతరం చిన్ననాటి జ్ఞానపకాలను నెమరు వేసుకున్నారు. .ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు వంశీకృష్ణ, ధనంజయ, కొండయ్య, ప్రతాప్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహ, సంతోష్, రవికుమార్, గోపాల్, మల్లీశ్వరి, సులోచన, దైవపుష్ప, నాగమణి, శ్రీలత ను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దీంతో పూర్వ విద్యార్థుల సందడితో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఒకే చోట కలుసుకోవడం విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు... ఎంతో ఆధ్యాత్మికతతో పాటు ప్రజలు చాలా వినయం విధేయత సంస్కారం సౌమ్యులు అని అన్నారు. విద్యార్థి దశలోనే అని అనుభవాలు అనుభూతులు కలుగుతాయి అని అన్నారు. ఉపాధ్యాయులనే కాదు నేడు సమాజంలో తలిదండ్రులను విస్మరిస్తున్నారని అలా చేయకుండ వారిని ప్రేమ అభిమానం గౌరవం తో గౌరవించాలి.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం, స్నేహితులతో ఆత్మీయ సంభాషణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలి

**అపరెల్ పార్క్, గోదాముల్లో అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**అపరెల్ పార్క్ లో అన్ లోడింగ్ పరిశీలన**



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మే 31

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరెల్ పార్క్ లో పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, కార్మిక శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అపరెల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ ను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలిం చాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు .సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సహకార శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సహనం పరీక్షించొద్దు

**రెండు రోజుల్లో అందరూ రైతులు ఇంటికి వెళ్లిపోయేలా చూడాలి**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 31**

బోథ్ నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్న రైతుల పంటలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసుకొని రెండు రోజుల్లో రైతులను ఇంటికి పంపాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులు మార్కుఫెడ్ అధికారులను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగొద్దనే ముందుచూపు ఆలోచనతోనే నియోజకవర్గంలో మొదటిసారిగా 16 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఏది ఏమైనా రెండు రోజుల్లో రైతులకు పట్టీలు అందజేసి ఇండ్లకు పంపించెయ్యాలని, వర్షాలు పడే సమయాల్లో రైతుల సహనాన్ని పరీక్షించొద్దని మార్కుఫెడ్ డిఎం,కు సూచించారు.

# సిఐటియురాష్ట్రకమిటీసభ్యునిగా పగిడికత్తులనాగేశ్వరరావు

**నేలకొండపల్లి మే31 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పగిడికత్తుల నాగేశ్వరరావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యునిగా తిరిగి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఆల్ హమాలి ఫెడరేషన్ సిఐటియు నాలుగోవ రాష్ట్ర మహాసభలు జనగామలో జిల్లాలో జరిగాయి. ఈ సందర్భంగా రెండవసారి తనను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నట్లు పగిడికత్తుల నాగేశ్వరరావు తెలిపారు. నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాలలో హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్టుగానే ఆల్ హమాలీ కార్మికులకు కూడా ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 7,26,450 మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన సంక్షేమ బోర్డు లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సంక్షేమ బోర్డులు సాధించేంతవరకు ఉద్యమిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో హమాలీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కేల సంక్షేమ బోర్డు ఏర్పాటుకై అవసరమైన ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, పని గంటల భారాన్ని తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఉద్యమించనున్నట్లు ఆయన తెలిపారు.

# లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 31**



ఆదివారం పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్వామివారికి సుదర్శన నారసింహ హోమం మరియు వివిధ రకాల ఫలాలు స్వామివారికి సమర్పించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మాదాసు వరమ్మ కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ రవి



**అనంతగిరి మే 31 మీడియా టుడే–:**

అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మాదాసు వరమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబానికి ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి అండగా నిలిచారు. రవి ఆదేశాలతో గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం మానవత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని రవి తెలిపినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**రామ్‌నగర్‌లో గ్రామైక్య మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో,మే 31.**

రాష్ట్రంలో మహిళల సంక్షేమం, సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 22వ వార్డు రామ్‌నగర్‌లో గ్రామైక్య మహిళా సంఘ సభ్యులకు ఆదివారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రామ్‌మందిర్ సమీపంలోని ఆమె స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి కార్యక్రమంలో వారికి ప్రాధాన్యం కల్పిస్తోందని చెప్పారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తున్నామని, పండుగల సమయంలో మహిళలకు గౌరవప్రదంగా ప్రభుత్వం ఈ కానుకను అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన చీరల నాణ్యతపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని, అనేక ప్రాంతాల్లో వాటిని వినియోగించకుండా ఇతర అవసరాలకు ఉపయోగించిన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యత ప్రమాణాలతో మహిళల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామైక్య మహిళా సంఘాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు కీలకంగా మారాయని, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, వార్డు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహిళలు నిర్మలా జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు.

# లారీలు లేక నిలిచిపోయిన ధాన్యం తరలింపు

**జిన్నారం కొనుగోలు కేంద్రంలో 15 వేల సంచులు పేరుకుపోయాయి**

**వర్షం వస్తే తడిసిపోయే ప్రమాదం.. రైతుల ఆందోళన**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో , మే 31**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో దాదాపు 15 రోజులుగా వేలాది సంచులు కేంద్రంలోనే పేరుకుపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల వివరాల ప్రకారం, కొనుగోలు కేంద్రంలో ఇప్పటికే సుమారు 15 వేల ధాన్యం సంచులు నిల్వ ఉండగా, వాటిని రైస్‌మిల్లులకు తరలించే ప్రక్రియ పూర్తిగా మందగించింది. లారీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు రోజూ కేంద్రం చుట్టూ తిరుగుతున్నా సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఒక్క లారీ ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తే అదనంగా 30 సంచులు ధాన్యం ఇస్తేనే కాంట్రాక్టు చేసుకుంటామని కొందరు రైస్‌మిల్లర్లు షరతులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అలాగే మిల్లులకు చేరిన ధాన్యాన్ని కూడా వెంటనే అన్‌లోడ్ చేయకుండా ఆరు రోజులకుపైగా ఆలస్యం చేస్తున్నారని చెబుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు ప్రక్రియ పూర్తిగా స్తంభించిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కొనుగోలు కేంద్రంలో బహిరంగంగా నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ వర్షం కురిస్తే లక్షల రూపాయల విలువైన ధాన్యం నష్టపోయే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. తమ కష్టార్జిత పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా, సరైన నిర్వహణ లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు, మార్కెటింగ్ శాఖకు, సివిల్ సప్లై శాఖకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని లారీలను ఏర్పాటు చేయడంతో పాటు రైస్‌మిల్లర్ల వ్యవహారంపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన చేపట్టి, తమ ధాన్యాన్ని వెంటనే తరలించి నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# పెద్దపల్లి ఎంపీ, గడ్డం వంశీ కృష్ణ టీపిసిసి ప్రధాన కార్యదర్శి రమేష్ బాబులకు" బోరాంచు" ఘనా సన్మానం



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 31**

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, బిఎల్ఎ 2 ల సమావేశాము అధివారం జిల్లా కేంద్రములో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి గడ్డం వంశీ కృష్ణ ,బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్,టీపిసిసి ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు హాజరైయ్యారు. ఈ సందర్భాంగా ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ , ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి,ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వాగతం పలికి షాలువతో ఘనంగా సన్మనించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు , కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయాడం జరిగింధి. అనంతరం ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గఇంచార్జ్ లు కంది శ్రీనివాస్ రెడ్డి , ఆదె గజేందర్ , మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ , మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్ర సుజాత ,మాజీ ఎంపీ సోయం బాపురావు ,, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి , మరియు మార్కెట్ చైర్మన్ లు, ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడిలో పౌర్ణమి అన్నప్రసాద వితరణ


**కేకే విరాట్ ఆసుపత్రి వైద్య దంపతులకు సన్మానం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 31**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో ప్రతి పౌర్ణమికి సుదుగోని వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లంతకుంట గ్రామానికి చెందిన కేకే విరాట్ ఆసుపత్రి అధినేతలు, ప్రముఖ వైద్యులు జనరల్ సర్జరీ ం యూరాలజిస్ట్ డాక్టర్ సురేష్ గౌడ్ కేకే విరాట్, ప్రసూతి ం స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ సప్న దంపతులు హాజరయ్యారు. విచ్చేసిన డాక్టర్ దంపతులను ఇల్లంతకుంట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు, గ్రామంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని అలయన్స్ క్లబ్ సభ్యులు కొరగా డాక్టర్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ, త్వరలోనే తన సొంత గ్రామం ఇల్లంతకుంటలో అలయన్స్ క్లబ్, తమ కేకే విరాట్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య , ప్రధాన కార్యదర్శి బాలరాజు, సభ్యులు, బొంగొని సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి, కీసరి కనకయ్య,, దినేష్, అంతటి తిరుపతి, మహేందర్, సభ్యులు, సుదుగోని వంశస్థులు, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు


# సిలిండర్ లీకేజీతో అగ్ని ప్రమాదం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 31 :**

ఆర్మూర్ పట్టణంలో కాశీ హనుమాన్ కాలనీలో గ్యాస్ సిలిండర్ లీకేజీతో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో కాశీ హనుమాన్ కాలనీలోని ఆదిత్య చికెన్ సెంటర్, కిరాణా దుకాణంలో మంటలు వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో తల్లి కొండూరు రుక్మాబాయి, కుమారుడు రాజేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. గ్యాస్ సిలిండర్ లీకేజీతో మంటలు తీవ్రంగా వ్యాపించడం వల్ల స్థానికుల సమాచారంతో ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసకొచ్చారు. గ్యాస్ సిలిండర్ లీకేజీ ప్రమాద ఘటనలో గాయపడ్డ తల్లి రుక్మాబాయి, కుమారుడు రాజేష్‌లను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ ప్రమాదంలో తల్లి రుక్మాబాయిని కాపాడే క్రమంలో కొడుకు రాజేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. రుక్మాబాయి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇక ఆస్తి నష్టం ఎంత జరిగిందని ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## పుష్పాలంకరణవేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి మే 31 మీడియా టుడే

నేలకొండపల్లి మండల పరిధిలోని కోరట్లగూడెంగ్రామంలో ఆదివారంబచ్చలకూరినాగేశ్వరరావు-సునీతకుమారిపుష్పాలంకరణ, కుమారుని పంచెకట్టు వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,కార్తీక,కార్తీక్‌లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిజెర్రిపోతులఅంజని, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు.తదితరులుపాల్గొన్నారు.

## మరుముల గ్రామం నుంచి భారత సైనికుడిగా ఎంపిక



మహబూబ్‌నగర్, మే31(మీడియా టుడే):- ఉమ్మడి మహబూబ్‌నగర్/ నారాయణపేట జిల్లా అభంగాపూర్ గ్రామానికి చెందిన ఆశప్ప ,లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు కుమార్తె కుమారుడు పెద్దవారు శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుల్ ప్రయత్నం చేస్తున్నాడు, చిన్నవాడు నరేందర్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ మొదటి ప్రయత్నంలోనే అగ్ని వీర్ ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉంది తెలిపారు. తల్లిదండ్రుల కష్టసుఖాలను చేదోడువాదుడుగా ఉంటూ జీవితంలో సెటిల్ కావాలనే ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుంచి క్రీడారంగంలో ప్రతిభ కనబరుస్తూ ఇంటర్లో లో అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఇంటిదగ్గర రోజు నిత్యం ఉదయం 5 గంటల నుంచి యూట్యూబ్లో క్లాస్ వింటూ కోటకొండ ప్రభాకర్ గైడెన్స్ తో డౌట్స్ క్లారిఫై చేసుకుంటూ మిత్రుడు సహాయంతో ఎప్పటికప్పుడు. రిటర్న్ ఎగ్జామ్ క్లారిఫై చేసుకుంటూ మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు.

## మాన్ కీబాత్134వఎపిసోడ్‌లో భాగంగా మోడీ ప్రసంగాన్ని వీక్షించిన నాయకులు



నేలకొండపల్లి మే 31 మీడియా టుడే

ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి మోడీ ప్రసంగాన్ని వీక్షించారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ఓటర్ల సవరణ గురించి వివరించారు. మోదీప్రసంగం లోని ప్రధాన అంశాలు గురించి ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం పథకాలు రాష్ట్ర పథకాలకు కేంద్రం అందిస్తున్న నిధుల గురించి అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంమండలప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్,మండల నాయకులు కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, తోగటి నాగ చారి, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలు 11 రోజు పూజ శ్రీ మాధవానంద

సరస్వతి స్వామీజీ పుష్కర స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.....

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ - రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

శాసనసభ్యులు మక్కన్ సింగ్ సిడబ్ల్యుసి సభ్యులు గౌడుగు రుద్రరాజు స్వామివారి ఆశీస్సులు పొందారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 31:

అంత్య పుష్కరాల సందర్భంగా 11వ రోజు ఆదివారం కాళేశ్వరం విచ్చేసిన పూజ్య శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ గారు, సీడబ్ల్యూసీ సభ్యులు గౌడుగు రుద్రరాజు పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల స్వామీజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.11వ రోజు కాళేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, పుష్కరాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగినవని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పవిత్ర స్నానాలు చేయడం ఆనందదాయకమని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా, స్వామీజీ రాష్ట్రం మరియు దేశ ప్రజల సౌభాగ్యంకోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ 2 ల సమావేశం విజయవంతం

- పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్
- బాజాపా కేంద్ర సర్కార్ పై నాయకుల విమర్శలు



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 31

అదిలాలాబాద్ లో అదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వాహించిన బిఎల్ఎ 2 ల సమావేశం విజయవంతం కాగా ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాజాపా కేంద్ర సర్కార్ పై పలు విమర్శలు గుప్పించారు .ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చిలుకూరి లక్ష్మీ గార్డెన్లో ఆదిలాబాద్ ౘ బోత్ నియోజకవర్గాల బిఎల్ఎ 2 లా సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ , బోత్ ఆదిలాబాద్ నియోజకవర్గాల అబ్జర్వర్లు శ్రీ రమేష్ బాబు , శ్రీ ఒబేదుల్లా కొత్వాల్ , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హజరైయ్యరు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం వల్లే ఈ రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవడంలో బిఎల్ఎ ల పాత్ర కీలకమని, ఆదిలాబాద్ నియోజకవర్గంలో 90000 ఓట్ల మ్యాపింగ్ జరగలేదని, బోత్ నియోజకవర్గంలో 64000 మ్యాపింగ్ జరగలేదని కాబట్టి కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండి ఎస్ ఐ ఆర్ ద్వారా ప్రతిపక్ష పార్టీల అనుకూల ఓట్లను ఏరివేతకు బిజెపి చేస్తున్న కుట్రలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఆదిలాబాద్ లోని బిజెపి నాయకులు కల్లాల వద్దకు వెళ్లి రైతుల వద్ద మొసలి కన్నులు కారుస్తున్నారని ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడమే గాని జొన్న, మొక్కజొన్న కొనుగోలు చేయట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం ఎంత ఆర్థిక భారంలో ఉన్నా రైతుల వద్ద ప్రతి గింజ కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తోంది అని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని రైతు లకు రుణ మాఫీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాని తెలంగాణ లో అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డు అందించిన ఘనత రాష్ట్రంలోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్, ఆదిలాబాద్ లో యూనివర్సిటీ గురించి పార్లమెంట్ లో మాట్లాడి వాటి ఏర్పాటు కోసం కృషి చేయాలనీ పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ విన్నవించారు. ఆనంతరం పెద్దపల్లి ఎంపీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బెంగాల్లో ఎస్ ఐ ఆర్ ద్వారా ప్రతిపక్షాల ఓట్లని ఏరివేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని తమిళనాడు బెంగాల్ ముఖ్యమంత్రులు ఎన్నికల్లో తక్కువ మెజారిటీ తో పరాభవం చెందడానికి ఎస్ ఐ ఆర్ ద్వారా ప్రతిపక్ష పార్టీ ల అనుకూల ఓట్లను ఏరవేతే కారణమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రజలకు ఇందనం పొదుపు చేయాలని తెలుపుతూ భారీ కాన్వాయిలు వేసుకొని తిరుగుతన్నారని విమానాల ద్వారా ప్రపంచం పర్యటన చేస్తూ మెలోడీ చాక్లెట్లు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి దేశంలో ప్రజాస్వామ్య రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు హక్కును కాపాడడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , బోత్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ , జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య , ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ , ఆదిలాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ ,ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , బోత్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ , ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కొమర కోటేష్ , జైనథ్ మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కిజార్ పాషా , మావల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్ , సుధాకర్ గౌడ్ , చంద్రయ్య , బ్రిజు లాల్ ,ఆదిలాబాద్ ఇచ్చోడా బోత్ ఆత్మ కమిటీ చైర్మన్ లు గిమ్మ సంతోష్ , కౌడల నారాయణ , రాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి , పసుల చంటి , మాజీ డిసిసిబి చైర్మన్లు అడ్డి భోజ రెడ్డి , ముడుపు దామోదర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ,ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పరమేశ్వర్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతి రామ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బూరుగుల మల్లేష్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్ రావు , మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం మండిపడ్డ

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన తీరు పై ఘాటు వ్యాఖ్యలు**



మోతే మే 31 (మీడియా టుడే)-:

మండల కేంద్రంలో ఆదివారం సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఘోర నిర్లక్ష్యం కారణంగావైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపాటి సూర్యకాంత్-రేణుక దంపతుల ఏడు నెలల పసికందు, వైద్యుల అనాలోచిత చర్యల వల్ల తన చేయిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఇది మానవత్వమే లేని చర్య అని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం సూర్యాపేట జిల్లా మోతే మండలం లో ఈ ఘటనపై విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో "ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందని ఆశిస్తే, ఇక్కడ వైద్యులు కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం శోచనీయం. ఏడు నెలల పసికందు ప్రాణం కంటే ఆ చిన్నారి జీవితాన్ని శాశ్వతంగా అంధకారంలోకి నెట్టేలా వైద్యులు వ్యవహరించడం క్షమార్హం కాని నేరం," అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించలేక, వారి సంక్షేమాన్ని గాలికొదిలేసిందని గిద్దె రాజేష్ విమర్శించారు."ఉన్న వికలాంగులకే న్యాయం చేయలేని అసమర్థ స్థితిలో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని. అటువంటిది, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల నిర్లక్ష్యంతో పసిబిడ్డలను కూడా వికలాంగులుగా మారుస్తూ అన్యాయం చేయడం ఈ పాలనలోని అరాచకానికి నిదర్శనం," అని ఆరోపించిన గిద్దె రాజేష్ పసికందు చేయి కోల్పోవడానికి కారణమైన వైద్యులు మరియు సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు వారిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే



మెరుగైన నష్టపరిహారం చెల్లించడంతోపాటు.ఆ చిన్నారి భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వీకరించాలని. ఈ ఘటనతోనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ఇలాంటి నిర్లక్ష్య వైఖరిని అరికట్టడానికి ఉన్నతాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని.వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా చర్యించాలని అన్నారు,

**పసికందు పూర్తి వివరాలు**


ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణంవైద్యుల నిర్లక్ష్యంతో వికలాంగుడిగా మారిన ఏడు నెలల పసికందుఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఏడు నెలల గర్భిణీగా ఉన్నప్పుడే కవల పిల్లలకు జన్మనిచ్చిన తలపాటి సూర్యకాంత్ అనే వ్యక్తి భార్య రేణుకకవల పిల్లల్లో ఓ బాలుడి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో, చికిత్స నిమిత్తం మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు రక్తం తక్కువగా ఉందని రక్తం ఎక్కించే క్రమంలో, కాన్యులా ఏర్పరచిన స్థలంలో వాపు వచ్చిందని కుటుంబ సభ్యులు చెప్పినా పెద్ద సమస్య కాదని దాటవేసిన డాక్టర్లువెన్ని రోజులైనా వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మరో సారి నిలదీయగా, వెళ్లి ప్రైవేటులో స్కానింగ్ తీసుకొని రండి అంటూ వైద్యుల నిర్లక్ష్యపు సమాధానం స్కానింగ్ రిపోర్టులో చేతిలో కణజాలు దెబ్బతిని, చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని రావడంతో డాక్టర్లను నిలదీసిన బాలుడి తల్లిదండ్రులు హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి వెళితే వెంటనే నయం చేస్తారని చెప్పడంతో, మార్చి 26వ తేదీన నిలోఫర్ ఆసుపత్రికి తరలింపుఅక్కడి వైద్యులు బాలుడి చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని, చేతిని తొలగించాలని చెప్పడంతో కుప్పకూలిపోయిన బాలుడి తల్లిదండ్రులు చేసేదేమీ లేక బాలుడి చేయి తొలగించేందుకు అంగీకరించిన బాలుడి తల్లిదండ్రులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలుడు వికలాంగుడిగా మారాడని ఆవేదన వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు శిక్షించకపోతే, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. సంఘం మోతే మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ సంఘం విద్యార్థి నాయకులు కుర్శిక్ కోర్ర రమేష్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ ఫైనల్ సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు నిఘా

**ఏసీపీ మాధవి హెచ్చరిక**

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 31

ఆదివారం రోజు జరుగనున్న క్రికెట్ ఫైనల్ మ్యాచ్ దృష్ట్యా హుజూరాబాద్ డివిజన్ పరిధిలో ఎలాంటి బెట్టింగ్ కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు , గొడవలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏసీపీ వాసంశెట్టి ఎసిపి మాధవి తెలిపారు. ఏసీపీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు , ప్రజా రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మ్యాచ్‌ను ఆసరాగా చేసుకుని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . యువత రోడ్లపై ఇష్టం వచ్చినట్లు బైక్



ర్యాలీలు, ప్రమాదకర స్టంట్లు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. విజయోత్సాహం పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో మ్యాచ్‌ను వీక్షించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఏసీపీ మాధవి కోరారు. ప్రజల సహకారంతో హుజూరాబాద్ డివిజన్‌లో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు

మీడియా టుడే
సోమవారం, జూన్ 01, 2026

## కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 31:** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా జెన్కో సీఎండి కృష్ణ భాస్కర్ సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్ మహేష్ ఆధ్వర్యంలోవేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణ స్వాగతం పలికి కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి అభిషేకం పూజలు చేశారు. అనంతరం పార్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాద మండపంలో స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మహేష్, చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

**రాయికల్-మీడియా టుడే-మే 31:**
రాయికల్ మండలంలో సబ్సిడీపై జిలుగు, జానుము విత్తనాలు 50శాతం సబ్సిడీపై రైతులకు సోమవారం ఉదయం 8గంటల నుండి పంపిణీ చేయబడుతుందని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ తెలిపారు. ఈ విత్తనాలు రాయికల్, భూపతిపూర్ సొసైటీలలో...ఆగ్రో సెంటర్ లో అందుబాటులో ఉన్నాయని... జిలుగు బస్తా 30 కేజీలు 2452 రుపాయలు, జానుము 40 కేజీలు 3110 రుపాయలకు లభిస్తుందని పేర్కొన్నారు. ఒక బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాలకు సరిపోతాయని... ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం ప్రతితో కావలసిన రైతులు కౌంటర్ నందు సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధు జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి మే 31 మీడియా టుడే**
నేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ మండలంఅధ్యక్షుడువున్నం బ్రహ్మయ్యఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలుఘనంగానిర్వహించారుఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోనేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, మండలం బీఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ వెన్నంబోయిన శ్రీను, పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు. కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి, మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి రేణుబాబు,ఎస్.కె హుస్సేన్, బచ్చలకూరిశ్రీను,మాదాసుఆదాం,టౌన్ నాయకులు కొండ కనక ప్రసాద్, కాటూరి ప్రసాద్, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద, యూత్ నాయకులు దాసరి ఉదయ్, సోడిపోంగు ప్రశాంత్,ముక్తవరపుకిషోర్, పగిడికత్తుల సిద్దు,పగిడికత్తులవినయ్, చింతమల్ల వెంకటేష్, బొనిగల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది మీడియా టుడే మే31:**



జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జాతీయజెండానుఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర శనివారం అతిథులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుండగా జిల్లాలో జరిగే ప్రధాన కార్యక్రమానికి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్-మీడియా టుడే-మే 31:** రాయికల్ పట్టణంలో ఆదివారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఇరవై ఏళ్ల తర్వాత కలిసిన చిన్ననాటి మిత్రులు గత స్మృతులు గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఆడుతూ పాడుతూ కేరింతలు కోడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పావని, పద్మ, శ్రావణ, స్రవంతి, తేజస్విని, రాధ, సుమలత, లావణ్య, జ్ఞానేశ్వరి, కావ్య, మమత తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణలో బిఎల్ఎ ల పాత్ర కీలకం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 31**
ఓటరు జాబితా సవరణలో బిఎల్ఎ ల పాత్ర కీలకం అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.అదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు బిఎల్ఎ ల సమావేశంలో జిల్లా పార్లమెంట్ ఇంచార్జి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తో నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సర్ (SIR)సర్వే లో పార్టీ బిఎల్ఎ లా పాత్ర ఎంతో కీలకమైంది,కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు బిఎల్ఎ లను ఎన్నుకోవడం జాగ్రత్తగా చేయాలి,వీరి ద్వారానే మన ఓటరు నీ గుర్తించి,ఓటు నీ తొలగించే కుట్ర నుండి బయటపడగలం అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ప్రజా స్వామ్యం, స్వేచ్ఛ చాలా ఎక్కువ అని అందరూ సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. అంతర్గత గొడవలు లోపలే ఉండాలని బహిరంగంగా కాంగ్రెస్ పార్టీ బలాన్ని ,ఐక్యతను చూపాల్సిన అవసరం ఉంది.ప్రతిపక్షాలు సోషల్ మీడియా లో చేయిస్తున్న తప్పుడు సర్వేలను కాంగ్రెస్ క్యాడర్ నమ్మవద్దు, నాయకులు,కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి,నేటి సమాజంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొన్నటి పీఏసీ మీటింగ్ లో ముఖ్యమంత్రి సైతం నాయకులకు దిశానిర్దేశం చేశారు అన్నారు. కాంగ్రెస్ నాయకత్వం ,క్యాడర్ రేవంత్ అన్న చేసిన సూచన తప్పకుండా పాటించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్ , పరిశీలకులు రమేష్ , అబ్దుల్లా కొత్వాల్ ,కాంగ్రెస్ నాయకులు గంద్రాత్ సుజాత, సాజిద్ ఖాన్, సంజీవ్ రెడ్డి,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచ కట్టు వేడుకలో పాల్గొన్న యూనియన్ నాయకులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కందుల నరేంద్రనాథ్ దత్తు కుమారుడి పంచకట్టు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు , ఆంధ్రప్రదేశ్ పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు టీజీజాక్ ఖమ్మం జిల్లా చైర్మన్ శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు , టి జి ఓ స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు టీజీజాక్ ఖమ్మం జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు, టీజీ ఓ స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ ,టి జి ఓ స్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్ , వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రముఖులు మరియు కుటుంబ సభ్యులు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు చిన్నారికి ఆశీస్సులు అందజేసి, కందుల నరేంద్రనాథ్ దత్తు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగింది

# సిఎస్ఆర్ అవార్డును దక్కించుకున్న నవ లిమిటెడ్


### సామాజిక అభివృద్ధిలో విశేష సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక పురస్కారం.



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో వాసు, మే 31 (మీడియా టుడే):**
సామాజిక అభివృద్ధికి చేస్తున్న విశిష్ట సేవలకు గాను నవ లిమిటెడ్ సంస్థకు హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ 2025-26 సిఎస్ఆర్ అవార్డు లభించింది. ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. నంద చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు వి.ఎస్.ఎన్. రాజు (వైస్ ప్రెసిడెంట్ & కంపెనీ సెక్రటరీ), సి.హెచ్. శ్రీనివాసరావు (సిఎస్ఆర్ మేనేజర్), ఎం. శ్రీనివాసరావు (సోషల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్, తెలంగాణ ఆపరేషన్స్ రియర్ అడ్మిరల్ ఎల్.వి. శరత్ బాబు (వి) మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత తదితర రంగాల్లో నవ లిమిటెడ్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేయడం సంస్థకు గర్వకారణమన్నారు. సమాజాభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఏ అధ్యక్షుడు ఎ. దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం. శరత్ చంద్ర, సెక్రటరీ శ్రీనివాసు దేవన్, ట్రెజరర్ సి. రమేష్ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ ఎస్. నందన తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవరపల్లిఅనంతరెడ్డిమాతృమూర్తికి నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ





**నెలకొండపల్లి మే 31 మీడియా టుడే**
ముదిగొండకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరపల్లి అనంతరెడ్డి మాతృమూర్తి మహాలక్ష్మమ్మ ఇటీవల మరణించారుఆదివారం వారి స్వగ్రామం గంధసిరిలో దశదినకర్మనిర్వహించారు. ఈ కార్యక్రమానికిఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. మహాలక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా.దేవరపల్లి అనంతరెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం గంధసిరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోఏర్పాటు చేసినవాటర్. ప్లాంటునుఆయనప్రారంభించారు.దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీకి. స్థానిక విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమాల్లోకాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు,నాయకులు కిలారు మనోహర్,వట్టికూటి సైదులు, కన్నెబోయిన సీతారామయ్య, మండడపు శ్రీను, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారుల సాధారణ బదిలీలు

### మణుగూరు డివిజన్‌లో పలు మండలాలకు అధికారుల మార్పిడి

**మణుగూరు, మే 31 (మీడియా టుడే):**
మణుగూరు డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులకు సాధారణ బదిలీలు జరిగినట్లు మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు తెలిపారు. వ్యవసాయ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు వెల్లడించారు.బదిలీల వివరాల ప్రకారం పినపాక నుంచి రమేష్ అశ్వాపురం మండలం తుమ్మలచెరువు క్లస్టర్‌కు, కరకగూడెం నుంచి ప్రశాంత్ అశ్వాపురం క్లస్టర్‌కు, అనంతారం నుంచి అనిల్ కరకగూడెం క్లస్టర్‌కు, తుమ్మలచెరువు నుంచి సౌమ్య దుమ్ముగూడెం క్లస్టర్‌కు బదిలీ అయ్యారు.అలాగే ఆళ్లపల్లి నుంచి విజయవంశీ లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచలక క్లస్టర్‌కు, బోడ విజయ్ మర్కోడు నుంచి చంద్రుగొండ మండలం పోకలగూడెం క్లస్టర్‌కు, గుండాల మండలం నుంచి లెనిన్ కుమార్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం క్లస్టర్‌కు, బూర్గంపహాడ్ నుంచి జేవీడీ ప్రసాద్ కొత్తగూడెం క్లస్టర్‌కు బదిలీ అయినట్లు తెలిపారు.వ్యవసాయ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ బదిలీలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# 5 జూన్ నుండి సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్స్ జూన్ - 2026

## ఎగ్జామ్నేషన్స్ సెంటర్స్ పరిసర ప్రాంతాలలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్

## (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలు ఉంటుంది - పోలీస్ కమిషనర్ వెల్లడి




**నిజామాబాదు మే31 (మీడియా టుడే ప్రతినిధి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 5జూన్2026 నుండి తేది 12జూన్2026 వరకు సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్స్ జూన్ - 2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదర్శ మహిళ విద్యాలయం , ఆర్.టి.సి బస్టాండ్ నిజామాబాద్.జెడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ఆర్మూరు. గర్ల్స్ హై స్కూల్ , జూనియర్ కాలేజ్ , రాకాసిపేట్, బోధన్ టౌన్ లో పరీక్ష కేంద్రాలు గలవు. ఎగ్జమినేషన్ సెంటర్ లలో పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలిపారు. పరీక్షలు జరిగే రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షా కేంద్రము పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి ) అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధం. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తేది:-5-6-2026 నుండి తేది 12-6-2026 వరకు (ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు) సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ షాపులు , స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు , సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని , కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.

# పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి




**ఆసిఫాబాద్ మే31 (మీడియా టుడే)**
ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని కైరిగూడలో ఆదివారం సాయంత్రం సంభవించిన పిడుగుపాటుకు భార్యా భర్తలు ఇద్దరు మృతి చెందారు. చేనులో వ్యవసాయ పనులు చేసుకుంటున్న టేకం భీమ్రావు, టేకం రాజుబాయిపై ఒక్కసారిగా పిడుగు పడటంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబంలో భార్యా భర్తలు ఇద్దరూ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.అలాగే అసిఫాబాద్ మండలం కౌటాగూడా గ్రామపంచాయతీలో పిడుగు పడి గ్రామ పటేల్ పెందుర్ లింగు వ్యక్తి మృతి చెందారు.

# రామంతాపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించిన పోలీసులు**

**ఉప్పల్, మే 31 (మీడియా టుడే ప్రతినిధి):**



ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ ఏడీఆర్ఎం లైన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు రైల్వే లైన్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి అక్కడికి చేరుకుని ఆరా తీశారు.స్థానికుల ద్వారా సేకరించిన వివరాల ప్రకారం, మృతుడు భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే వ్యక్తిగా తెలిసింది. అతని వయస్సు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో అతని వివరాలు తెలియరాలేదు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి

**యువకుడి అరెస్టు - ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసినట్లు**

**ఆరోపణలు, దర్యాప్తులో నేరం నిర్ధారణ**

**ఉప్పల్, మే 31 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఓ యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, మల్లాపూర్‌కు చెందిన కుర్వ భీమేష్ (24) ప్రేమ పేరుతో మైనర్ బాలికను నమ్మించి, వివాహం చేసుకుంటానని చెప్పి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి తరపున ఫిర్యాదు అందింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాక్ష్యాధారాల సేకరణ అనంతరం నిందితుడు నేరానికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో శనివారం అరెస్టు చేశారు. అనంతరం చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.మైనర్ బాలికలపై జరిగే లైంగిక నేరాల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని, నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాచారం పోలీసులు తెలిపారు.

# బాబా నగర్‌లో "మీ సురక్ష మా భద్రత" అవగాహన కార్యక్రమం

**ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజ నిర్మాణానికి నాచారం పోలీసుల పిలుపు**

**ఉప్పల్, మే 31 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బాబా నగర్‌లో "మీ సురక్ష -- మా భద్రత" అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఇంటి పనివారు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్ల ధృవీకరణ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణ వంటి అంశాలపై పోలీసు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమాన్ని నాచారం పోలీస్ స్టేషన్ డీఐ నిర్వహించగా, ఎస్ఐ మైబెల్లీ పాల్గొన్నారు. కార్యక్రమంలో బాబా నగర్ ప్రాంత ప్రజలు, కాలనీ కమిటీ సభ్యులు, ఇంటి యజమానులు, నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు అధికారుల సూచనలు, భద్రతా మార్గదర్శకాలను తెలుసుకున్నారు.ప్రజల సహకారం, అప్రమత్తతతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. నేరాల నివారణతో పాటు ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ అయిన జరుపుల గీతేశ్వర్ ను శాలువాతోసత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి మీడియా టుడే మే 31**
:ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ అయిన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూర్ పల్లి కీ చెందిన జరుపుల గీతేశ్వర్ శాలువాతో సత్కారించి, అభినంధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తో పాటు పట్టణ మాజీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా నాయకులు సెగ్గెం సిద్ధూ, మాజీ సైనికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బేతోజు మురళీ కృష్ణ, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అభిషేక్ గుప్తా అలాగే ప్రస్తుతం బోర్డర్ లో విధులు నిర్వహిస్తున్న రఫీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మాతకు వైభవంగా నదీహారతి

## భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు



**భద్రాచలం, మే 31 (మీడియా టుడే):**
అధిక జ్యేష్ఠ మాసం విభువన సంకష్టహర చతుర్థి పౌర్ణమి సందర్భంగా భద్రాచలంలోని పవిత్ర గోదావరి తీరంలో గోదావరి మాతకు నదీహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడిందని రామ వజ్జల రవికుమార్ తెలిపారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పురోహితులు గోదావరి హారతి విశిష్టతను భక్తులకు వివరించి, గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 108 ప్రమిదలతో దీపోత్సవం నిర్వహించి, భక్తుల చేత గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన చేయించారు. శ్రీరామ అష్టోత్తర పఠనం మధ్య "ఓం శ్రీ రామాయ నమః" నామస్మరణతో భక్తులు భక్తిరసంలో మునిగిపోయారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు మహా హారతులు సమర్పించడం విశేషంగా నిలిచింది.గోదావరి నదీహారతి ద్వారా లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భద్రాచలం క్షేత్రానికి విచ్చేసే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల అనుగ్రహంతో పాటు గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ ఆకాంక్షించారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి, రామాచారి అండ్ సన్స్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. పూజా సామగ్రిని భద్రాచలం రెడీమేడ్ షాప్ సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ వర్మ, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణశర్మ, రామాచార్యులు, తేజశర్మ, సాయిలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోదావరి తీరంలో హారతి వెలుగులు, వేద మంత్రోచ్చారణలు, శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# ఎంపీ ఈటలపై దుష్ప్రచారం చేస్తే ఖబర్దార్: పట్లోళ్ల విక్రమ్ రెడ్డి

**కుట్రలు, చిల్లర రాజకీయాలను బీజేపీ సహించదు**

**ఫ్లెక్సీల వ్యవహారంపై మాజీ జిల్లా అధ్యక్షుడి ఆగ్రహం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 31):**
మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను లక్ష్యంగా చేసుకుని నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన వివాదాస్పద ఫ్లెక్సీల వ్యవహారంపై మేడ్చల్-మల్కాజ్‌గిరి రూరల్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఎంపీ ఈటల రాజేందర్‌పై అసత్య ప్రచారాలు, రాజకీయ కుట్రలు చేసే వారిని బీజేపీ శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ,.. ఈటల రాజేందర్ ప్రజాదరణను చూసి ఓర్వలేక కొందరు కావాలనే దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల్లో తిరిగి రాజకీయాలు చేసే ధైర్యం లేని వారు రాత్రి వేళల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చౌకబారు రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు ఈటల రాజేందర్ నిరంతరం ప్రజల కోసం పోరాడిన నాయకుడని, అలాంటి వ్యక్తిపై నిరాధార ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రయత్నాలతో ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయడం సాధ్యం కాదన్నారు. నిజంగా ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల మధ్యకు వచ్చి బహిరంగంగా చర్చించాలని, అర్ధరాత్రి వేళల్లో దొంగచాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం రాజకీయ పిరికితనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. బీజేపీ దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీలో గందరగోళం సృష్టించి ఈటల రాజేందర్‌పై అనుమానాలు కలిగించాలని చూస్తున్న వారి ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. కుట్రలు, కుతంత్రాలతో పార్టీని బలహీనపరచాలనే ప్రయత్నాలను బీజేపీ కార్యకర్తలు తిప్పికొడతారని అన్నారు. ఫ్లెక్సీల వ్యవహారం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసులను కోరినట్లు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి తెలిపారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిని మాత్రమే కాకుండా, ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను కూడా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎంపీ ఈటల రాజేందర్‌పై వ్యక్తిగతంగా లేదా రాజకీయంగా అసత్య ప్రచారాలు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల తీర్పుతో గెలిచి పార్లమెంట్‌లో మల్కాజ్‌గిరి ప్రజల గొంతుకగా నిలుస్తున్న ఈటల రాజేందర్‌పై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని పేర్కొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ముగ్గురు అరెస్ట్ - కారు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**చేవెళ్ల, మే 31 (మీడియా టుడే):**
చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామ శివారులోని లోద్ది తండా వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పేకాట ఆడుతూ కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. పాల్గుట్ట గ్రామానికి చెందిన మంగలి వెంకటేష్ (34), కందవాడ గ్రామానికి చెందిన బండ యాదవ్ (45), కావలి మహిపాల్ (36) డబ్బులు పెట్టుకుని పేకాట ఆడుతున్నారు. వీరిని తనిఖీ చేయగా రూ.2,020 నగదు, మూడు స్మార్ట్ మొబైల్ ఫోన్లు, రెండు పేకముక్కల కట్టలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి మొబైల్ ఫోన్లను పరిశీలించగా వివిధ బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.26,240 నగదు ఉన్నట్లు గుర్తించారు. ఘటన స్థలంలో ఒక హ్యుందాయ్ క్రెటా కారు, రెండు ద్విచక్ర వాహనాలు కూడా లభ్యమయ్యాయి. అయితే బ్యాంకు ఖాతాల్లోని నగదు, వాహనాలు పేకాట వ్యవహారానికి సంబంధించినవా కాదా అనే విషయాన్ని దర్యాప్తులో నిర్ధారించాల్సి ఉండటంతో వాటిని ప్రస్తుతానికి స్వాధీనం చేసుకోలేదని పోలీసులు తెలిపారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వెల్లడించారు.

# పామాయిల్ చెట్లు దగ్ధం

**రాయికల్-మీడియా టుడే-మే 31:**



రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దువ్వాక విజయ్ పామాయిల్ చెట్లకు ఆదివారం ఎవరో గుర్తుతెలియని వారు మంట పెట్టడంతో చెట్లు మొత్తం ఆగ్నికి ఆహుతి అయ్యాయని బాదితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. 5 ఎకరాలలోని చెట్లతో పాటు రెండు ట్రాక్టర్ల మొక్కజొన్న కంకులు, పైపులైన్ డ్రిప్ అన్ని కాలిపోయాయి. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గుంతతో చింతలూ



**రాయికల్-మీడియా టుడే-మే 30:**

రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గుంతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి పైపులైను వాలు మరమ్మత్తు పనుల కోసం గుంత తవ్వి వారం రోజులైనా ఇప్పటికి పనులు పూర్తి కాకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీ ఉండే రోడ్డులో ప్రమాదాలు జరుగకుండా పనులు తొందరగా పూర్తి చేయవలసిన బాధ్యత సంబదింత అధికారులపై ఉంది.

# పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాడి రైతు భరోసా భీమా పథకం అమలు

**సంవత్సరానికి ?250 చెల్లిస్తే పాడి రైతు భరోసాకు అర్హత...**

**27మందికి 13లక్షల 50వేల విలువగల పాడిరైతు భరోసా చెక్కుల పంపిణీ...**

**ప్రతి ఇంటికి ఒక గేదెను పెంచుకోవాలన్న కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు..**

**చిగురుమామిడి మే 31**

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా కరీంనగర్ డెయిరీ పాడి రైతు భరోసా బీమా పథకం అమలు చేస్తుందని,ప్రతి రైతు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు కోరారు.సోమవారం హుస్నాబాద్ లో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ చిల్లింగ్ సెంటర్ పరిధిలోని 27మంది లబ్ధిదారులకు 13లక్షల 50వేల రూపాయల విలువ గల పాడి రైతు భరోసా చెక్కులను చైర్మన్ రాజేశ్వర్ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుడు సంవత్సరానికి ?250 చెల్లిస్తే భార్య గాని భర్త గాని మరణిస్తే వారి కుటుంబానికి 50వేల రూపాయలను కరీంనగర్ డెయిరీ తరఫున అందజేస్తామని చెప్పారు.9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాడి రైతు భరోసా పథకంలో భాగంగా 800రూపాయల చొప్పున స్కాలర్షిప్ లు అందజేస్తున్నట్లు చెప్పారు.పాల ఉత్పత్తిదారుడి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కరీంనగర్ డెయిరీ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.కరీంనగర్ డెయిరీ ఏ ఒక్కరి సొంతం కాదని లక్ష పాడి రైతు కుటుంబాల సంస్థ అని,డెయిరీ పరిధిలో ఎక్కడ అవినీతి అక్రమాలు జరిగిన ప్రశ్నించే స్వేచ్ఛ కరీంనగర్ డెయిరీలో మాత్రమే ఉందని పేర్కొన్నారు.మరణం ఎవరికి చెప్పి రాదని ప్రతి పాల ఉత్పత్తిదారుడు వాడ 250చెల్లించి పాడి రైతు పథకంలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్లు అంతం నారాయణరెడ్డి, కన్నబోయిన రవీందర్, మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చింతపూల నాగయ్య,అసిస్టెంట్ మేనేజర్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,సూపర్ వైజర్లు సిర్రా కరుణాకర్ రెడ్డి,సీతా రవి,భాస్కర్ రెడ్డి,వీరస్వామి,అప్పాల మల్లయ్య, హుస్నాబాద్ పాలకేంద్రం అధ్యక్షులు కాయిత బాల్ రెడ్డి, సుందరగిరి అధ్యక్షులు పిట్టల తిరుపతి,రామంచ అధ్యక్షుడు కూతురు మల్లారెడ్డి, ఆంజనేయులు,వెంకటస్వామి, పాల ఉత్పత్తిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర ప్రిన్సిపాల్ శాడ సత్యనారాయణరెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకురాలు గాడి పల్లి అరుణా రెడ్డి



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి ని పదవి విరమణ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకురాలు గాడిపల్లి అరుణా రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాడి పల్లి అన్నారెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి విద్యార్థుల కు విద్యా బోధనలు నేర్పించి సమాజంలో ఎంతో మంది జీవితాలలో వెలుగు నింపిన సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ తర్వాత ప్రజలకు సేవను అందించాలని బిఆర్ఎస్ నాయకురాలు గాడి పల్లిఅరుణా రెడ్డి పేర్కొన్నారు

# సోషల్ మీడియా అరాచకాలపై తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం యుద్ధం

**అనం చిన్ని వెంకటేశ్వరరావు - బాధితులకు న్యాయ అండ**

**రాష్ట్రవ్యాప్తంగా సంఘ విస్తరణకు కార్యాచరణ**

**ట్రేడ్ యూనియన్ నమోదు, సభ్యత్వ విస్తరణపై దూకుడు**

**అక్రిడేషన్ సమస్యల పరిష్కారానికి పోరాటం**

**సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధింపుల బాధితులకు చేయూత**



**హైదరాబాద్ (మీడియా టుడే):**

సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననం, అసభ్యకర పోస్టులు, తప్పుడు ప్రచారాలు, ఆన్‌లైన్ వేధింపులపై తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం కఠిన వైఖరి అవలంబించనుంది. బాధితులకు చట్టబద్ధమైన న్యాయ సహాయం అందిస్తూ అండగా నిలవాలని సంఘం నిర్ణయించింది. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేయడం, ట్రేడ్ యూనియన్ నమోదు పూర్తి చేయడం, సభ్యత్వ విస్తరణను వేగవంతం చేయడం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది.సికింద్రాబాద్ తార్నాకలోని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యాచరణ సమావేశానికి సంఘ అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, రాష్ట్ర కోఆర్డినేటర్లు, జిల్లా ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**సంఘ విస్తరణే లక్ష్యం**

తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిల్లో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ను మరింత బలోపేతం చేయాలని సమావేశం నిర్ణయించింది. కొత్త కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తీర్మానించింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కార్యాచరణాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు వివరించారు.

**ట్రేడ్ యూనియన్ నమోదు వేగవంతం**

ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ విస్తరణ చేపట్టి సంఘానికి మరింత బలమైన నిర్మాణాన్ని కల్పించాలని నిర్ణయించింది. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.

**అక్రిడేషన్ సమస్యలపై చర్చ**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులు, ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. మీడియా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయుల హక్కుల కోసం సంఘం మరింత దూకుడుగా పోరాడాలని సభ్యులు సూచించారు.

**సోషల్ మీడియా దుష్ప్రచారంపై ఉక్కుపాదం**

సోషల్ మీడియా వేదికగా పెరుగుతున్న వ్యక్తిత్వ హననం, దూషణలు, అసభ్యకర పోస్టులు, తప్పుడు ఆరోపణలు, లక్షిత వేధింపులపై సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దుష్ప్రచారాల వల్ల అనేక మంది మానసిక, సామాజిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేధింపులకు గురైన బాధితులకు చట్టబద్ధమైన న్యాయ సహాయం అందించేందుకు తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ముందుకు రావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. బాధితులకు అవసరమైన మార్గదర్శకత్వం, న్యాయ సలహాలు, సహకారం అందించాలని నిర్ణయించారు.

**సైబర్ బాధితులకు అండగా సంఘం**

సైబర్ చీటింగ్‌లు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ నేరాలకు బలైన బాధితులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించలేని పరిస్థితుల్లో ఉన్నారని సమావేశం అభిప్రాయపడింది. అలాంటి వారికి న్యాయపరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందిస్తూ వారి పోరాటానికి చేయూతనివ్వాలని నిర్ణయించింది.

**న్యాయం కోసం పోరాటమే లక్ష్యం**

సంస్థాగత బలోపేతం, సభ్యత్వ విస్తరణ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సోషల్ మీడియా మరియు సైబర్ బాధితులకు అండగా నిలవడం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్న తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రానున్న రోజుల్లో మరింత కార్యాచరణాత్మకంగా పనిచేయాలని సమావేశం తీర్మానించింది. జర్నలిస్టుల సంక్షేమం, బాధితులకు న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే సంఘం ప్రధాన లక్ష్యమని నాయకత్వం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌట్టి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, సుందర్ కులకర్ణి, కీర్తి సంతోష్ రాజ్, సతీష్, కృష్ణ, మమతారెడ్డి, శిరీషతదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమామే నా ప్రదాన ద్వేయాం

**- ప్రతి రైతుకు అండాగా ఉంటా అని బరోసా! - రైతులను మోసము చెస్తే ఉపేక్షించాము**

**- ప్రతి వారం రైతు దర్బార్ నిర్వాహిచెందుకు సన్నహాలు - ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 31**



ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ అధినం లో ఉన్న ప్రతి రైతుకు తను అండాగా ఉంటాను అని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి బరోసా ఈ చ్చారు.తాజాగా ఆదిలాబాద్ మార్కెట్ కమిట్ చైర్మన్ గా అయానా బాద్యతలు చేపట్టారు. అతి తక్కువ సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రత్యేక ముద్ర వేసుకొని జిల్లా రాజకీయాల్లో అందరి చూపును అకట్టు కున్నారు.ఈ సందర్భంగా మీడియాటుడేతో అయాన మట్లడుతు రైతు సంక్షేమామే నా ప్రదాన ద్వేయాం అన్నారు.రైతులను మోసము చెస్తే ఉపేక్షించాము అని హెచ్చరించారు.ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పరిదిలో ఉన్న ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వ అద్వర్యంలో న్యాయం చేస్తామన్నారు.రైతులు వర్షకాలం ప్రారంభం అవుతున్న సందర్బంగా నన్యమైనా వితానాలు,ఎరువులు సరాఫరా జరిగిల చుస్థామన్నరు. అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తా అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనాకు కల్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ భద్యతలు పుర్తిగా రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా అని హామీ వెల్లడించారు. త్వరలో మార్కెట్ కార్యాలయంలో రైతు సమస్యల పరిష్కరానికి ప్రతి సోమవారం రైతు దర్బార్ నిర్వాహిచెందుకు సన్నహాలు చేస్తున్నట్లు తేలిపారు. చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పనితీరు పై రైతులు హర్షం వ్యక్తం చెస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,**
**మే 31(మీడియా టుడే )**




రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్) ఆవరణ ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు వేదికైంది. 1995-96 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒకేచోట చేరి "ఆత్మీయ సమ్మేళనం"ను ఘనంగా నిర్వహించార .వృత్తులు, నివాస ప్రాంతాలు వేరైనా చిన్ననాటి స్నేహబంధమే వారిని మళ్లీ కలిపింది. ఒకరి ఆహ్వానంతో మరొకరు స్పందించి, సుదూర ప్రాంతాల నుంచి కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేసిన గురువులకు పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల తర్వాత తమ విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి మళ్లీ కలిసి గౌరవించడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందని భావోద్వేగంతో పేర్కొన్నారు.స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రోజుల జ్ఞాపకాలు, తరగతి గది ముచ్చట్లు, ఆటపాటలు, పరీక్షల అనుభవాలు, చిన్ననాటి అల్లరి సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రత్యేకంగా నిర్వహించిన ఫోటో సెషన్లు అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి, ప్రస్తుతం చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు.చివరగా సహపంక్తి భోజనాలతో కార్యక్రమం ముగిసింది. త్వరలోనే మళ్లీ కలుసుకోవాలనే ఆకాంక్షతో పూర్వ విద్యార్థులు మధుర జ్ఞాపకాలను మనసులో నింపుకుని తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి శంకరయ్య, మస్యగిరి సార్, మధురాక్షి తదితరులు, అలాగే 1995-96 బ్యాచ్‌కు చెందిన తూండ్ల శ్రీనివాస్ పటేల్, ఉప్పరి లక్ష్మణ్, మంతెన శ్రీకాంత్, ముడారి శ్రీనివాస్, దావు మురళీమోహన్, దేగల తిరుపతి, ఓదెల రాజమొగిలి, సాదిక్ పాషా, మల్లేష్, భాస్కర్, గంగారాం, బ్రహ్మం, సలీమ్, సుజాత, సునీత, ప్రసన్నలక్ష్మి, విజయలక్ష్మి, ప్రభావతి, పద్మ తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.